Regd. No: H/NL 18

Phones Office 990
Resi 606
క్రొత్త డిజైనులు కోరుకొనువారికి
మఫత్‌లాల్
గ్రూప్ మిల్స్ షోరూం
ట్రంకురోడ్డు - నెల్లూరునకు
విచ్చేయండి.
అనుమతి పొందిన
తొండెపు బ్రదర్సు

ఒక్కప్రతి 50 పైసలు

జమీన్ రైతు

శుక్రవారం 29-4-1977

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 16

FAMOUS
"Bharat" at its best
"Plain" multichannel
for just
Rs. 2050 only
(Taxes & Accessories Extra)
Contact: Ph: 935
A. B. Television
A-9. Aurobindo Nagar
NELLORE.

ప్రాజెక్టుల విషయంలో ఇప్పటికైనా ప్రభుత్వం తనతప్పును దిద్దుకొన్నది

మా హైదరాబాదు విలేఖరి

మనరాష్ట్రంలో భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన షుమారు పాతిక సంవత్సరాల తరువాత, రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రధానమైన నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ప్రాజెక్టుల క్రింద వున్న భూముల అభివృద్ధి సత్వరంగా జరగడానికోసం పంటకాల్వలను పొలాల వరకు ప్రభుత్వమే స్వయంగా త్రవ్వించాలన్నదే ఈమధ్య తీసుకోబడిన నిర్ణయం.

ఈ నిర్ణయం యిప్పటికైనా ఎందుకు తీసుకోవలసి వచ్చిందంటే, వందలాది కోట్లరూపాయలు వెచ్చించి భారీ ప్రాజెక్టులు నిర్మించినప్పటికీ, ఆ క్రింది పంటకాల్వలు త్రవ్వించుకోడానికి రైతులకు ఆర్థికస్తోమత లేనందువల్ల ప్రాజెక్టుల క్రింది భూములు ఆశించినంత మేరకు సకాలంలో సాగులోకి రావడంలేదు. దాంతో ప్రభుత్వం చేసిన వందలాది కోట్లరూపాయల ఖర్చు మీద ఆశించిన వ్యవధిలో రాబడి రావడంలేదు సరికదా, చేసినఖర్చుకూడా సద్వినియోగం కావడంలేదన్నమాట!

దాన్ని బట్టిచూస్తే యింతవరకు ప్రాజెక్టుల నిర్మాణంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం, అగ్రెసుకొన్న రైతు దాని వలుపు కొనడానికి వెనుకాడితే వచ్చే ఫలితమే, మన రాష్ట్రంలోని ప్రాజెక్టుల విషయంలోకూడా స్పష్టమయిందన్నమాట.

వాస్తవానికి భారీ నీటిపారుదల ప్రాజెక్టులు- నాగార్జునసాగర్, పోచంపాడు వంటివి — నిర్మాణానికి వందలాది కోట్లు ఖర్చుపెడుతున్నప్పటికీ, పంటకాల్వల త్రవ్వకానికి ఒక్కకోటి రూపాయలు ఖర్చు చేయడానికి ప్రభుత్వం విజ్ఞతను ప్రదర్శించలేకపోతున్నదన్నమాట. తత్ఫలితంగా, తెలంగాణా ప్రాంతంలో ప్రధానమైన పోచంపాడు ప్రాజెక్టుక్రింద లక్షన్నర ఎకరాల భూమి సాగుచేయడానికి నీటివసతులు కల్పించబడినప్పటికీ, యింతవరకు వాస్తవానికి 55000 ఎకరాలు మాత్రమే సాగులోనికి తేబడ్డాయని వ్యవసాయ మంత్రి శ్రీ రొక్కారావు మొన్న అంగీకరించారు.

పైగా, ఈ ప్రాజెక్టు నిర్మాణం చరిత్ర చూస్తే మరీ ఆశ్చర్యకరంగా వుంటుంది.

ఈ ప్రాజెక్టుకు 1963 జూలైలో అప్పటి ప్రధాని నెహ్రూ శంకుస్థాపన చేశారు. అంటే షుమారు 14సంవత్సరాలయిందన్న మాట. అదే నెలలోనే ఆయన శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టుకు కూడా శంకుస్థాపన చేయడం జరిగింది. పండిట్ నెహ్రూ ఆంధ్రప్రదేశ్ ఆఖరు సందర్శన కూడా అదే.

అయితే ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణంకూడా నదీజలాల వివాదం వల్ల నత్తనడకలో సాగింది. పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం 1976 జూన్ 30 తేదీకి పూర్తి

-కొరవ 7వ పేజీలో



బసిరెడ్డి మరణం

మాజీ పరిశ్రమలశాఖా మంత్రి శ్రీ పి. బసిరెడ్డి 27 తేది గుండెపోటుతో హైదరాబాదులో కన్నుమూశారు. ఆయనవయస్సు 70 సంవత్సరాలు.

బసిరెడ్డి స్వతంత్రప్రవృత్తి గలిగిన నిజాయితీ పరుడైన రాజకీయవాది. అందువల్లనే ఆయన మంత్రివర్గంలో యిమడలేకపోయాడు, కాంగ్రెస్‌లో వుండలేకపోయాడు. జనతా పార్టీలో చేరాడుగాని, చేరినవెంటనే అస్వస్థతతో హాస్పిటల్‌పాలు కావలసివచ్చింది.

శ్రీ శ్రీనివాస ఏజన్సీస్

హోల్ సేల్ & రిటైల్ డీలర్సు "మాయాదీప్ ల్యాంప్స్"

ఉదయగిరిరోడ్డు - కావలి

విశాఖపట్టణం సన్‌షైన్ ల్యాంప్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌వారిచే అధికారంపొందిన

మాయాదీప్ ల్యాంప్సు

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపూరు, కర్నూలు జిల్లాలలో అమ్ముటకు ధరావత్తు కట్టి వ్యాపారంచేయుచు, అనుభవమున్న సబ్‌డీలర్సు కావలెను. వివరములకు కావలి డీలర్సును సంప్రతించండి.

దీని ప్రత్యేక గుణములు

1. ఇది ఒత్తిడిలేని ల్యాంపు. ఇందునుండి 150 నుండి 200 క్యాండిలు పవరువరకు వెలుగు ధారాళంగా వస్తుంది. ఇండియాలో ఇది మొదటిసారిగా తయారైనది.
2. 16 గంటలు ధారాళముగా వెలుగునిచ్చుటకు 1 లీటరు కిరోసిన్‌మాత్రం చాలును.
3. హెచ్చువెలుగు, లేక అందమైన కాంతినిచ్చుటకు సులభముగా సర్దుబాటుచేయుటకు వీలైన ఒత్తి కలదు. దీనిని రాత్రులందు బెడ్‌ల్యాంపుగాకూడా ఉపయోగించవచ్చును.
4. సులభముగా వెలిగించవచ్చును.



జనతా నమూనా:- గట్టిగాజు



డీలక్సు నమూనా:- నగిషీ ఇత్తడి

లయన్సు క్లబ్ – నెల్లూరు

ఉచిత నేత్ర చికిత్సా శిబిరము

తే 6-5-77 ది

పై క్లబ్బువారి అధ్వర్యము, నెల్లూరు పట్టణములోగల ఉదారశీల దాతల ఆర్థిక సహాయముతో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నెల్లూరు బ్రాంచివారి సహకారముతో నెల్లూరు స్టోన్‌హౌస్‌పేట R. S. R. మునిసిపల్ హైస్కూలునందు తే 6-5-77 ది శుక్రవారం ఉదయం 9 గంటలకు ఉచిత నేత్ర చికిత్సా శిబిరము ఏర్పాటుచేయబడినది.

నెల్లూరు పట్టణమున కంటిజబ్బులతో బాధపడువారిని ఉచితముగా పరీక్షచేసి, తగు చికిత్స చేయబడును. కంటిలో శుక్లములు, పొరలు (Cataract) గలవారికి ఉచితముగా ఆపరేషన్ చేయబడును. వారికిని వారికి తోడుగావుండు ఒక్కొక్క మనిషికిని ఉచితముగా భోజన సౌకర్యములు ఏర్పాటుచేయబడినవి. ఇదిగాక ఆపరేషన్ చేయించుకొన్నవారికి ఉచితముగా కంటి అద్దములుకూడా యివ్వబడును.

కనుక కంటి వ్యాధులతో బాధపడు వ్యక్తులు యీ సదవకాశమును వినియోగించుకోవలసినదిగా కోరుచున్నాము,

కార్యక్రమము

తే 6-5-77 ది తే 7-5-77 ది	ఉదయం 9 గంటల మొదలు రోగులకు పరీక్ష
తే 8-5-77 ది తే 9-5-77 ది	కంటి ఆపరేషన్‌లు.
తే 14-5-77 ది	సాయంత్రం 5 గంటలకు శిబిరము ముగింపు

ఇట్లు,

అధ్యక్షులు మరియు సభ్యులు

నెల్లూరు లయన్సు క్లబ్బు.

సుప్రీంకోర్టే శరణ్యం!

మొన్న ఆదివారానికే (24 తేది) రద్దు కాగలవనుకొన్న తొమ్మిది రాష్ట్రాల (హర్యానా, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహారు, పశ్చిమబెంగాల్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్) శాసనసభలు, మంత్రివర్గాల ప్రాణం చరణ్ సింగ్ చేతినుండి యిప్పుడు సుప్రీంకోర్టు చేతిలోపడ్డాయి. తమ శాసనసభలను రద్దుచేయడం రాజ్యాంగ విరుద్ధమని నాలుగు రాష్ట్రాలువేసిన దావాను ఏడుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు ఫుల్ బెంచి విచారణ చేస్తున్నది.

విచారణ పూర్తికాకముందే రద్దుచేసే ప్రమాదం ఉంటుందేమోనన్న భయసందేహాలతో, ప్రభుత్వం అటువంటిచర్య తీసుకోకుండా, ఇంజంక్షన్ యివ్వవలసిందిగా ఆ మూడు రాష్ట్రాల తరఫున కోరటం జరిగిందికాని, అటువంటి ప్రమాదం లేదని ప్రభుత్వం తరఫు న్యాయవాది హామీయిచ్చాడు; దానిపై విచారణ కొనసాగుతున్నది. సుప్రీంకోర్టు తీర్పుయిచ్చేవరకు, ప్రభుత్వం కూడా రద్దు ఆలోచనను విరమించుకున్నది.

సుప్రీంకోర్టులో రాష్ట్రకేంద్ర ప్రభుత్వాల వాదనలు చదువుతుంటే రాష్ట్రాలు యిది రాజ్యాంగ సమస్య అంటాయి; కేంద్రం యిది రాజకీయ సమస్య అంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే కోర్టులో యిరుపక్షవాదాల సారాంశం యిది.

తొమ్మిదిరాష్ట్ర శాసనసభలను రద్దుచేయ సంకల్పించిన కేంద్రమంత్రి వర్గంలోనే పునరాలోచన వచ్చినట్లుంది. 1974లో ఎన్నికలు జరిగి, ఐదేళ్ళ కాల పరిమితి ప్రకారమైనా 1979 వరకు కొనసాగేహక్కువున్న ఉత్తరప్రదేశ్, ఒరిస్సా శాసనసభలను రద్దుచేయడం న్యాయం కాదని జనతాపార్టీలోని కొందరు నాయకులు అభిప్రాయపడుతున్నారట. ఐదు ప్రశ్నకూడా అదేపలహా ఉద్భవించినట్లుది. అందువల్ల సుప్రీంకోర్టుతీర్పు తమకు అనుకూలమైనా, కేంద్రం ఆ రెండు రాష్ట్రాలను మినహాయించి, తక్కిన ఏడు శాసనసభలను రద్దుచేయవచ్చు. కాకుంటే జనతా ప్రభుత్వం తొమ్మిదా, లేక యేడో రాష్ట్ర శాసనసభలను రద్దు చేయడం న్యాయమనుకోవచ్చు.

. . .

తొమ్మిది కాంగ్రెస్ రాష్ట్రమంత్రివర్గాలు తమ ప్రాణాన్ని కాపాడుకోడానికి సుప్రీంకోర్టునేగాకుండా, రాష్ట్రపతినికూడా శరణు కోరాయి. కేంద్ర మంత్రివర్గం చెప్పినట్లు శాసనసభలను రద్దుచేయవద్దని, సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని స్వీకరించవలసిందని వారు విజ్ఞప్తి చేశారు.

....ఈవారం విశేషాలు....

జనతాపార్టీలోని కొందరిలో యింకో అభిప్రాయంకూడా వున్నట్లుంది. శాసనసభల గొంతుకోసి చెడ్డపేరు తెచ్చుకునేకన్నా, పార్టీ మార్పిడులద్వారా ఆ మంత్రివర్గాల సహజమరణానికి తోడ్పడటం ఉత్తమంగదా అనే అభిప్రాయం కొందరిలో మెదలుతున్నది. కాని యిది నాయకులకు ఆమోదయోగ్యం కాకపోవచ్చు. రాష్ట్రపతి ఎన్నిక ఆగస్టులో జరగాలి; ఈలోగా ఆ రాష్ట్ర శాసనసభలు తమ హస్తగతమైతేతప్ప, రాష్ట్రపతిగా జనతా అభ్యర్థి ఎన్నికయ్యే అవకాశముండదు. అంతవరకు పార్టీ మార్పిడులతో ఆ రాష్ట్రాల్లో మంత్రివర్గాలు పడిపోయ్యేవరకు వేచివుండదమంటే, రాష్ట్రపతి ఎన్నికలో తమ అవకాశాలను అస్తుబిస్తు చేసుకోవడమే అవుతుంది కాబట్టి సుప్రీంకోర్టుతీర్పు ప్రతికూలం

ఎటూ సుప్రీంకోర్టు ఈ సమస్యను పరిశీలిస్తున్నది; మళ్లీ రాష్ట్రపతి కోర్టు అభిప్రాయాన్ని కోరవలసిన అవసరం లేదేమో! మొత్తానికి సుప్రీంకోర్టుతీర్పు కీలకమైనది; ప్రస్తుత పరిస్థితుల్లో సంచలనాత్మకమైనదిగాకూడా వుండబోతుంది.

. . .

కేరళలో కరుణాకరన్ ముఖ్యమంత్రిత్వం మూన్నాళ్ల ముచ్చటే అయింది. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ కమ్యూనిస్టు కూటమి అఖండవిజయాన్ని పొందింది; ముఖ్యమంత్రిత్వం కమ్యూనిస్టులనుంచి కాంగ్రెస్ చేతికి వచ్చింది. కాని నెలతిరగకముందే, కరుణాకరన్ పదవీ పరిత్యాగం చేయవలసివచ్చింది!

—కొరవ 7 వ పేజీ

Invitation

SMP PRIVATE LIMITED

HOMEAIDS SMP

Jogeswari East, Bombay-400 060

earnestly solicit your gracious presence on the occasion of their

SHOW ROOM OF HOME AIDS DIVISION

Opening at

Room No. 16, Vengala Rao Buildings, GNT Road, NELLORE-524001

Phone 1275

on Sunday the 1st May 1977 between 9-00 & 10-00 a. m.

Please Step in

FOR OUR OWN MANUFACTURED HOME AIDS

1. PRIZE: Detergent Washing Powder for A 'LAUNDRY FRESH' Wash!
2. STINO: Cleaning Powder for Glass, Ceramic and all kinds of Metallic Utensils
3. STAN-40: House hold Spray for Bugs, Cockroaches
4. FITEX: Synthetic Latex Adhesive
5. RID OFF: Mosquito Refiller.

★ Applications are invited for Distributorship

మాటలకు....

మాటలకు చేతలకు పొంతన వుండడం అరుదైనవిషయం. రాజకీయాల్లో అసలే అసాధ్యం. చెయ్యగలిగినంత చెప్పగలిగితే, చెప్పినంత చెయ్యగలిగితే అసంతృప్తులకు, అలజడులకు ఆస్కారమే వుండదు.

జనతాపార్టీ అటువంటి ప్రామాణికమైన, ఆదర్శమైన పద్ధతిని అనుసరించ గలదని ఆశించాము. నిర్దేశకంగా కలిగిన ఆశకాదది. ప్రధాని మొరార్జీ మొదటనే ప్రకటించారు–జనతాపార్టీలో చేరదలచుకున్న వారు, వారు పొందిన పదవులకు, మరొకరివల్ల, తమ పదవులకు రాజీనామా యిచ్చి, తిరిగా ఎన్నికైతేనే చేర్చుకుంటామని విస్పష్టంగా ప్రకటించారు. జనతా పార్టీలో చేరదలచుకున్నవారు దరఖాస్తు పెట్టుకోవాలని, వాటినిపరిశీలించి, వ్యక్తుల మంచిచెడ్డలనుబట్టి చేర్చుకోవడం జరుగుతుందని, ఈ పద్ధతి ఖచ్చితంగా అమలు జరుపబడుతుందని కూడా ఆ నాయకులు ప్రకటించారు. రాజకీయాల్లో ఆరోగ్యకరమైన ఈ పద్ధతి ప్రవేశపెట్టబడుతున్నందుకు ఎంతో సంతోషం కలిగింది. కాని ఆ సంతోషం క్షణికం కావడం విచారకరం.

మొన్న జనతాపార్టీ ఒక తీర్మానం చేసింది. తమపార్టీలో ఎవరు చేరదలచుకున్నా నిర్నిబంధంగా చేరవచ్చునని, అట్టివారికి పార్టీద్వారాలు ఎల్లవేళలా తెరచివుంచబడుతాయని తీర్మానించింది. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు నీతి నియమాలకు దూరమైనదనుకుంటే, జనతాపార్టీ ముఖ్యమంత్రులు కూడా వాటికి తిలోదకాలివ్వడం దేశ దౌర్భాగ్యమనుకోవాలి! లేకుంటే, మొన్నగొప్పగా నీతులు చెప్ప డమేమిటి, నిన్నవాటికి పూర్తిభిన్నంగా తీర్మానించడమేమిటి? జనతాపార్టీకూడా తాత్కాలిక లాభానికే ప్రలోభపడింది కాని, శాశ్వత ప్రయోజనాలకు విలువివ్వలేకపోయింది!

పార్టీలమార్పిడి యితివరి సంవత్సరాల్లో మన రాజకీయ రంగాన్ని కలుషితం, కళంకభూయిష్టం చేసివేస్తున్నది. అవకాశవాదం, పార్టీద్రోహం రాజకీయ ఔన్నత్యానికి సులభమైన, సుకరమైన సోపానంగా పరిణమించింది. రాజకీయ విశ్వాసాలు, వున్నత ప్రమాణాల స్థానంలో వ్యక్తిగత కారణాలు, పదవీలాలసత్వాలు చోటుచేసుకున్నాయి. శాసనసభల్లో పార్టీల బలాబలాలు తప్పుల తక్కెడగా తయారయ్యాయి. పార్టీల మార్పిడిని స్వలాభంకోసం, స్వీయఅధికార పరిరక్షణకోసం కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహించారు; అందుకే పుండే తిమ్మిరనాన్ని, ఆకర్షణను వారు రుచిచూపించారు. ఆ దుర్నీతికి వ్యతిరేకంగా ఎంత ఆందోళన జరిగినా, ఆ వాదం మన రాజకీయ రంగాన్ని వదిలేట్లు లేదు. కాంగ్రెస్ పెద్దలన్నిటిని రూపుమాపగల మని ప్రతిజ్ఞచేసిన జనతాపార్టీ, యిప్పుడు వాటిని సంక్రమింపజేసుకుంటున్నది; పార్టీల మార్పిడిని నిషేధించ గలదనుకున్న జనతాపార్టీ, పోషించ దలచుకున్నది!

మొన్నటి లోక్‌సభ ఎన్నికల తర్వాత జగజీవన్‌రాం గారి ప్రజాస్వామ్య కాంగ్రెస్ పార్టీమార్పిడులతో ఒకపార్టీగా బలాన్ని పుంజుకోదలచుకున్నదా అని పించింది. జగజీవన్‌రాం బహిరంగంగానే కాంగ్రెస్‌వాదులకు పిలుపిచ్చాడు; తనపార్టీలో వచ్చి చేరమన్నాడు; మూకుమ్మడిగా వచ్చి చేరుతున్నారని, చేరబోతున్నారని ఊహించాడు; తనదే అసలు కాంగ్రెస్‌కాబోతున్నదని హుంకరించాడు. తాము, జనతాపార్టీ మధ్య భేదాలులేవంటాడు; ఇద్దరమూ ఒకనాడు ఏకమవుతామంటాడు; కాని పార్టీ విలీనాన్ని దాటవేస్తాడు. అవకాశవాదాన్ని, పార్టీ విద్రోహాన్ని పెంచడము, ప్రోది చేయడమే ప్రజాస్వామ్య కాంగ్రెస్ పరమావధా అనిపించే విధంగా వుంది ఆ పార్టీ వైఖరి. కాంగ్రెస్‌వారిని ఆకర్షించడంలో జనతాపార్టీ యిప్పుడు ప్రజాస్వామ్య కాంగ్రెస్‌తో పోటీపడదలచుకున్నట్లుంది. పార్టీ మార్పిళ్ల లాభంలో తామూ పాలు పంచుకోదలచుకున్నట్లుంది!

ఏమైనా ఈ విషయంలో జనతాపార్టీకూడా తప్పుదారి పట్టింది. ఒకసారి దారితప్పిన తర్వాత, అందునా అడుగు వేసివేయకముందే దారితప్పిన తర్వాత, చివరివరకు తప్పుదారినే నడవాలని పిస్తుంది. అందువల్ల యిప్పుడే తన మార్గాన్ని సవరించుకోమని, రాజకీయాల్లో రాజమార్గాన్ని నీతి మార్గాన్ని అనుసరించవలసిందని జనతాపార్టీ నాయకులను కోరుతున్నాము. ★

జనవాణి

'స్కిల్ గేమ్స్' వంటి జూదగృహాలను, అవినీతి కేంద్రాలను ప్రభుత్వం నిషేధించాలి

స్కిల్‌గేమ్స్ పేరట జరిగే అసభ్య నగ్న నృత్యాలను, జూదరక్కసి వికృత విన్యాసాలను ఒకసారి నెల్లూరీయులు తిరస్కరించారు; ఆ భూతాన్ని తరిమికొట్టారు. కాని మళ్ళీ అది నెల్లూరికి దాపురించింది. మునుపు అది రెండు ప్రాణాలను బలికొన్నది. ఈ తడవ ఎన్ని ప్రాణాలను బలిస్తేగాని వదలదో తెలియదు.

సమాజానికి పట్టినపీడ యిది. దీన్ని ప్రభుత్వం వదలగొట్టలేక పోతున్నదంటే ఏమనుకోవాలి? ఒక ఆశయానికి అంకితమై ప్రాణాలర్పించే నక్సలైట్లను అణగగొట్టడంలో నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తామని ప్రగల్భాలుపల్కే ప్రభుత్వం, సంఘాన్ని క్యాన్సర్‌వలె పీడిస్తున్న ఈ స్కిల్‌గేమ్స్‌ను అణగగొట్టలేక పోతూండడం మే హాస్యాస్పదంగావుంది. ఈ స్కిల్‌గేమ్స్‌వల్ల యువకులు పెడదారి పడుతున్నారు, మోసపోతున్నారు, నాశనమైపోతున్నారు. స్త్రీం ఒక విలాస వస్తువుగా, ఒక మత్తుపదార్థంగా ఉపయోగించి, స్త్రీ జాతినే అవమానిస్తున్నాయి ఈ స్కిల్‌గేమ్స్. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు ప్రభుత్వం లైసెన్సు ఎందుకివ్వాలి?

ఒక్క నెల్లూరులోనే కాదు, రాష్ట్రం మొత్తంమీద ఇటువంటి జూదగృహాలను, వచ్చి వ్యభిచార గృహాలను నిషేధించడం మంచిది. యువతరాన్ని ఈ జూదరక్కసి నుండి కాపాడవలసినబాధ్యత ప్రభుత్వం మీదవుంది.

లోగడ నెల్లూరు స్కిల్‌గేమ్స్‌మీద పెద్ద యుద్ధం జరిగింది. దీన్ని తరిమికొట్టడానికి సి. పి. ఎం. వారి యువజన సంఘం ఉద్యమాన్నే నడిపింది. అప్పుడావిషయం అసెంబ్లీలో ప్రస్తావనకురాగా ఈ స్కిల్‌గేమ్స్ వల్ల ప్రజలకు హానికల్గుతూందని ముఖ్యమంత్రి అన్నారు. మరి ఇటువంటి హానికరమైనవాటిని అణగగొట్టడానికి ప్రభుత్వం ఎందుకు సంశయించాలి?

నెల్లూరు —సి. రాజగోపాల్

★

ఎండలు - పరీక్షలు

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 6, 8, 9 తరగతుల విద్యార్థులకు కామన్ పరీక్షలు ఒకేసారి జరుపుతున్నారు. ఈ పద్ధతి మంచిదే.

కాని వేసవికాలంలో విద్యార్థులకు– అందులోనూ పసిపిల్లలకు- ఇబ్బంది అని పాఠశాలలు ఉదయాన మాత్రమే పెడుతున్నారు. ఐతే ఈ కామన్ పరీక్షలుమాత్రం ఉదయం, మధ్యాహ్నంకూడా నిర్వహిస్తున్నారు. ఉదయం పరీక్షవ్రాసిన విద్యార్థి 12-30 గంటలకి 1 గంటలో యింటికి పోవాలంటే ఈ ఎండాకాలం ఎంతకష్టమో ఊహించండి. మధ్యాహ్నం 1-30 గంటలకు పరీక్షలకు హాజరుకావడమన్నా ఇబ్బందేకదా? టౌన్లోనరే బస్సులో రిక్షాలో వుంటాయి. పల్లెటూళ్ళలో ఆ సౌకర్యాలుండవుకదా? పైగా చుట్టుప్రక్క పల్లెల నుండి పాఠశాలకు వచ్చేవారు ఎండల్లో నడుస్తూ రావాల్సిందే!

ఇంతకన్నా ఉదయం 8 కో, 8-30 కో పరీక్షలు మొదలుపెట్టి 10, 10-30 కి ముగిస్తే బాగుంటుందికదా? పైసారికన్నా చేయడం అవసరం.

కావలి —ఎం. వి. సుబ్రహ్మణ్యం

★

డయాబెటిస్ స్పెషలిస్టులట!

డయాబెటిస్ వ్యాధిగ్రస్తులు సాధారణంగా మూత్రం పరీక్షచేసికొని, తగినంతగా మందులు వాడుతుంటారు. ఐతే ఒక్కొకసారి - అంటే చికిత్స సక్రమంగా జరగని పరిస్థితుల్లో - మూత్రపిండంలో ఏర్పడే మార్పువల్ల, మూత్రంలో చక్కెర కన్పించకపోవచ్చు. కాని రక్తం పరీక్ష చేయిస్తే చక్కెర ఎక్కువ మోతాదులో వున్నట్లు తెలుస్తుంది.

ప్రస్తుతం 'డయాబెటిస్ స్పెషలిస్టు' లమని చెప్పుకునేవాళ్ళు ఎక్కువయ్యారు. వ్యాధిని పూర్తిగా నయంచేస్తామని హామీ యిస్తారు. జీవితాంతం మందులు వాడాలనే డాక్టరుసలహాతో విసిగిపోయినరోగి ఈ స్పెషలిస్టులకు సులభంగా లొంగిపోతుంటాడు. వాళ్ళు కొన్నేళ్ళలో ఖరీదైన మందులువాడి, వ్యాధి తగ్గిపోయిందిపొమ్మంటారు. మూత్రంలో చక్కెర కనిపించనంతమాత్రాన డయాబెటిస్ నయమైనట్లుకాదని సదరు స్పెషలిస్టులకుగాని రోగికిగాని తెలియదు. కొంతకాలంతర్వాత ఆ రోగి విపరీత పరిణామాలకు లోనై హాస్పిటలు పాలుగాకతప్పదు.

ఈ స్పెషలిస్టులు సాధారణంగా పత్రికలకోను, కరపత్రాల్లోనూ తమనుగూర్చి ప్రకటించుకొంటారు. అది వట్టిదిర్యానేరం. పత్రికల ఎడిటర్లు, కరపత్రాలు ముద్రించే ప్రెస్సువారుకూడా నేరస్థులే. ఐతే శిక్షించేవారేరీ?

నెల్లూరు –డాక్టర్ ఇ. రాజగోపాలరెడ్డి

★

'పోలియోవ్యాధి చికిత్స'

పోలియో క్లినిక్, హెడ్ఆఫీసు; శింగరాయకొండ, ఫోన్ : 45

ప్రకాశంజిల్లా (ఆంధ్రప్రదేశ్)

ప్రియమిత్రమా :- నా బిడ్డ దువ్వూరు. వేణి కేసునంబరు 96కి పోలియో వలన రెండుకాళ్ళు, రెండుచేతులతోపాటు మెడ, నడుములుగూడ చచ్చుపడినవి. నేను ఎంతో ఖర్చుపెట్టి ఎందరివద్దనో వైద్యం చేయించాను కాని ఏమీ ఫలితం కనపడలేదు. పేపరులో ప్రకటన చూచి పై పోలియోక్లినిక్‌లో డా॥ రంగనాథరావు D. H. M. Reg. 2694 గారివద్ద తేది 5-3-77 నుండి వైద్యము చేయించుట మొదలుపెట్టాను. ఇప్పుడు నా బిడ్డకు చాలమటుకు నయమయినది. మెడకు చేతులకు పూర్తిగా శక్తివచ్చినది, మాకు చాల సంతృప్తిగా యున్నది. ఇప్పటిలో పోలియోకు దీనికి మించిన మందులేదు అనికూడనేను చెప్పగలను. అవసరమైన మీరూ ఈ సదవకాశమును వినియోగించుకొని పై డాక్టరుగార్ని ఈ క్రింది ప్రదేశములలో వారి ప్రోగ్రాములలో కలిసి పోలియో (చిన్నపిల్లల పచ్చు) తగిలి కుంటుపడిపోయిన మీ బిడ్డ భవిష్యత్తు తిరిగి ఆనందదాయకము చేయండి.

ఇట్లు :- దువ్వూరి శేషారెడ్డి, గూడూరు, తేది: 2-4-1977.

-:ప్రోగ్రాం:-

మే 7&21 తేదీలు, ప్రతినెలలో మొదటిశనివారము. మూడవ శనివారము బృందావన్‌లాడ్జి, బృందావన్‌స్ట్రీటు ; నెల్లూరు.



బాష్పాంజలి

కొడుటూరు చెంచుకృష్ణయ్య

మద్దాలి – గూడూరు తాలూకా

నిర్యాణము : 20-4-77

ఆహర్నిశలు మా అభివృద్ధికి పాటుబడి మరవరాని మనిషిగా మా స్మృతిలో నిలిచిపోయిన ఆ పూజ్యునికివే మా శ్రద్ధాంజలులు.

వారి ఆత్మకు శాంతిని ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

ఇట్లు,
సోదరులు
కురుగొండ

F.2-15114/76 మునిసిపల్ ఆఫీసు, నెల్లూరు

పౌరులకు హెచ్చరిక

అందువలన యావన్మంది పురజనులకు, వ్యాపారస్థులకు, పారిశ్రామిక యజమానులకు, డాక్టర్లకు, హోటలు మరియు లాడ్జీల యజమానులకు తెలియ చేయడమేమనగా– ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్తు యాక్టు 1939 (Act III of 1939) సెక్షను 62, క్లాజు 'C' ప్రకారము ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారు వారియొక్క ఉత్తరువు జి. వో. ఆర్. టి. నెం 656 యం. అండ్. హెచ్. (-1) తే 2—4—77 ద్వారా, నెల్లూరు పట్టణమునకు మరియు సుమారు 10మైళ్ళ దూరమువరకుగల పరిసర గ్రామములకు 'కామెర్లవ్యాధిని ప్రకటిత అంటురోగము (Notified Infections Disease) గా ధృవపరచి యున్నారు. కావున ఎవరైన కామెర్లవ్యాధితో బాధపడుచున్నయెడల అతని యొక్క పూర్తిచిరునామా తోటి నెల్లూరు పురపాలక ఆరోగ్యశాఖాధికారికి తెలియ చేయ వలసినదిగా కోరడమైనది. ఫోను నెం. 1398.

పి. నాగేశ్వరరావు
కమీషనరు & స్పెషల్ ఆఫీసరు.

మాగాణిభూమి అమ్మకం

నెల్లూరు తాలూకా కనుపర్తిపాడు గ్రామములో ఇసుకలేని 11 ఎకరములు ఒకే ప్లాటు విక్రయించబడును. రెండు కాలువల పారకము కలదు. వివరములకు-

నెల్లూరు భాస్కరరెడ్డి
16/592, శ్రీరంగరాజ అగ్రహారం
నెల్లూరు-1.

కనిపించుటలేదు

మా అబ్బాయి రామయ్య

వయస్సు 16 సంవత్సరములు, ఎత్తు 5 అ డుగులు, చామనఛాయ, ఎర్ర నిక్కరు, తెల్లచొక్కా వేసికొని వున్నాడు. మాటలురావు, మతి చలించివున్నది. అమాయకంగా వుంటాడు. 16 వ తేదీ నుండి కనపించుటలేదు. ఆచూకి ఎవరికైనా తెలిసినచో తెలుపగలరు. తగిన బహుమతి యిస్తాము.

ఇట్లు,
కె. సుబ్బారావు
C/o. శ్రీమతి ఇత్తంపల్లి పద్మావతమ్మ
16/778, శంకర అగ్రహారం
సాయిబాబా మందిరంవద్ద
నెల్లూరు.

In the Court of the Subordinate Judge Ananthapur

O. S. 95/74 E. P. 78/76

Between-

The Registered Firm of S. Balaramappa Setti & Sons by its Managing Partner S. Narayana Setti —D- Hr.

and

1. L. Thulajarama Rao and Sons (Regd) firm by its Managing partner L. Thulaja rama Rao. 2. L. Thulaja rama Rao, 3. L. Prabhakar, 4. L. Sivakumar. —J. D's

The schedule mentioned property of the judgement debtors will be sold by public auction on 24-6-1977 in the above Court, Intending bidders may come and bid at the auction.

Schedule

House Property situated within the registration district of Ananthapur, Sub-Reg. Dt, of Gunthakal within the Municipal limits of Gunthakal town abutting the Railway Station Road in old ward 4, old DoorNo.783, AsstNo.old2504 New ward 8 New door No. 35 Asst. New No. 1773 New Assessment No: 4548 Latest New ward No 10 Door No. 274, 275 and 253 within the following boundaries;

East: Virupaksha Reddis House.

South: Road

West: Driver Khasim Saheb's House

North:: Road

East to West 6½ Yards; 5.94 Meters

North to South 40 Yards: 36.58 Meters.

Doors on Northern and Southern sides with upstairs.

Approximate Value Rs 40,000.

—Katta Kristayya Setti, Advocate for D Hrs.

తక్కువ ఎరువులతో ఎక్కువ పండే రకాలు కావాలి!



నేటి సందర్భంలో, యితర రకాలకు సంబంధించి పైగాని అధిక దిగుబడి పొట్టి పైర్లను సాగుచేయాలంటే రైతులను ఎదుర్కొనే సమస్య అధిక వ్యయం. పెట్టుబడి పెట్టలేని రైతులు మామూలు రకాలను సాగుచేసుకుంటే సరిపోతుందిలే అనుకుంటారు.

పొట్టిరకాలను సాగుచేయాలంటే విత్తనాలు మొదలుకొని కోత వరకు ప్రతి అంశంలో ఖర్చు ఎక్కువే. మామూలు రకాలు ఎకరాకు 25 కిలోల విత్తనాలైతే సరిపోతుంది; పొట్టి రకాలకు 50 కిలోలు కావాలి. మామూలు రకాలు 30, 40 రోజుల నారువేసినా పంటలో పెద్దతేడా వుండదు; పొట్టి రకాలు 25 రోజులకే వేయాలి, ప్రతిఒక్కరోజు ఆలస్యానికి ఆ దామాషాన పంట తగ్గిపోతుంటుంది; అందువల్ల పొట్టిరకాల నారును పెంచుకోడానికి ప్రత్యేకశ్రద్ధ, ప్రత్యేక కృషికావాలి; అంటే నారు పెంపకానికికూడా ఎక్కువ ఖర్చు పెట్టాలి. మామూలు రకాలనారు ఒక మనిషి రోజుకు 200 మొదలు 300 కట్ట పెరకుతారు; పొట్టిరకాలు ఒక మనిషి వందకట్ట పెరికితే ఎక్కువ; అంటే నారు పెరకడానికి రెట్టింపు ఖర్చన్నమాట. నారు వేతా అంతే. మామూలు రకాలు ఎకరాకు 1500 కట్టలు కావలసివస్తే, పొట్టిరకాలు 3000 కట్ట కావాలి మామూలు రకాలు 10, 12 మంది వేయగలిగితే, పొట్టిరకాలకు ఇరవైమంది కావాలి కోతకూ ఎక్కువ మందే వతరాను.

ఇక ఎరువులకు సంబంధించి పొట్టిరకాలకు ఎక్కువవేసితీరాలి. దొంగనంబరు, మొలగొలుకు వంటివాటిని ఎకరాకు 25 కిలోల యూరియా వేస్తారు; కొందరు అదికూడా వెయ్యరు. వెయ్యకపోయినా పైరు ఎదుగుతుంది, పండుతుంది. పొట్టిరకాలకు 75 కిలోలైనా వేసితీరాలి; లేకుంటే పైరుగానే కనపడదు; కోయడానికి కొడవలికి అందదు! మామూలు దోసు ఎరువువేసినా అధికదిగుబడి పొట్టిరకం మామూలురకం కంటే ఎక్కువ పండుతుందని వ్యవసాయ శాఖవారు చెప్తారు. కాని కూర్పుని కోసేదానికైనా పైరు అందాలంటే పొట్టిపైర్లకు ఎక్కువగా ఎరువువేసి తీరవలసిందే. మొత్తంమీద మామూలు రకాలకంటే పొట్టి రకాలకు ఎక్కువ పెట్టుబడి అవసరమనేది నిర్వివాదాంశం. పెట్టలేనివాళ్ళ సంగతి పోనిండి, ఎక్కువ ఖర్చులు భరించ గలిగినవారికైనా, ఆ అధికవ్యయానికి తగిన అధిక ఫలితంవస్తుందా? వచ్చినా ఆ అధికవ్యయానికి, అధిక శ్రమకుతగినట్లుగా వుంటుందా? ఈ సమస్య రైతులను యింకా ఎదుర్కొంటూనేవుంది.

ఈ పాత విషయాన్ని యిప్పుడు కొత్తగా ఎందుకు చర్చించవలసి వస్తున్న దంటే, మొన్నొక యువరైతును అడిగాను- ఎకగారుకు ఏమి పైరు పెడుతున్నావని. ఏముంది, దొంగనంబరు వేస్తాను అని అతను తడుముకోకుండా జవాబుచెప్పాడు. ఏం, 2508 ఎందుకు వెయ్యకూడదు అని ప్రశ్నించాను. దానికి ఖర్చు ఎక్కువ, ఎరువులు ఎక్కువ వెయ్యాలి, కూలీలు ఎక్కువమంది కావాలి, యింత ఖర్చు పెట్టిన తర్వాత దొంగనంబరు కంటే ఎక్కువ పండుతుందనే నమ్మకమేముంది? అన్నాడా యువకుడు. పొట్టిపైర్లు రైతులు అలవాటు పడ్డారు; కాని యింకా ఎక్కువమందిలో యింకా నమ్మకం కలగడంలేదు, పోలేదు. తక్కువ ఎరువులతో ఎక్కువపంటవచ్చే రకాలు కావాలి రైతులకు. ఆ అవసరాన్ని మన వ్యవసాయశాస్త్రజ్ఞులు తీర్చగలగాలి.

తమిళనాడు కోయంబత్తూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఈ సమస్యను కొంతవరకు పరిష్కరించినట్లేవుంది; రైతుల ఆకాంక్షను కొంతవరకు తీర్చినట్లే వుంది. ఎ. ఎస్. 3714 అనే కల్చర్ ఒకటి అరసర్ల స్టేషనులో కొత్తగా తయారు చేయబడింది. అధిక దిగుబడిరకం కాకపోయినా తక్కువ ఎరువులతో ఎక్కువపంట యివ్వడమే దాని ప్రత్యేకత. ఇది ఎ. డి. టి. 31, కల్చర్ 193 సంకరతో వుత్పత్తి అయిన రకం. 50:25:25 ఎన్. పి. కె. ఎరువుతో హెక్టారుకు 5610 కిలోలు పండింది. అంటే ఎకరాకు రెండున్నర పుట్లకుపైన పండిందన్నమాట. ఐదారు వందల రూపాయల ఖర్చుతో ఈమాత్రం పండడం ఎక్కువేగదా!

ఈ అంబసముద్రం పరిశోధనా కేంద్రంలో మరో మూడు కొత్తరకాలు తయారు చేయబడ్డాయి. ఎ. ఎస్ 8?9 అనేరకం 94 రోజులకే పంటకొస్తుంది; హెక్టారుకు 4733 కిలోల పంట నిస్తుంది. కల్చర్-1391 వాటాకు రకం; 104 రోజులలో కోతకు వస్తుంది; హెక్టారుకు 6343 కిలోల పంటనిస్తుంది. ఐ ఎ. ఎస్. డి. 14-రత్న సంకరంతో వచ్చిన రకం. మూడవది ఎ. ఎస్. 3827 రకం; నాణ్యత మీడియం స్లెండర్, అంటే మన మొలగొలుకు దగ్గరి అన్నమాట. ఇవి ఆ ప్రాంతం ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనికూడా తయారుచేయబడినవి. అంటే భూసార పరిస్థితులు, నీటి ఎద్దడి వగైరాలకు అనుగుణంగా తయారుచేయబడినవన్నమాట.

నెల్లూరు ప్రాంతానికి ఉండాలి తక్కువ వ్యవధిలో, తక్కువ ఎరువుతో ఎక్కువ దిగుబడినిచ్చే రకాలు కావాలి. ఐ. ఆర్. 8 2508 వుంది. ఉన్నవాటిలో దానికి మించిందిలేదు. కాని అంతకంటే తక్కువ ఎరువులతో, యింకా పదిరోజులు తక్కువ వ్యవధిలో కోతకువచ్చే అధిక దిగుబడిరకాన్ని మన నెల్లూరు పరిశోధనా కేంద్రం యిస్తుందా? ఆ కృషికి పూనుకొంటుందా?

ఊరు తరిమేసింది....

మెటర్నిటీ హాస్పిటల్ కారిడార్ గుండా 'స్ట్రెచర్' గరగర శబ్దం చేసుకుంటూ లేబర్‌రూం వైపెళుతోంది-దాని వెనగ్గాదిన్నా పెద్దా ఒక డజనుమంది ఆత్రతతో శోకాలతో, ప్రార్థనలతో, పరుగులాంటి నడకతో వస్తున్నారు. ఇంతమంది దూసి వచ్చేస్తున్నందుకు వాచ్‌మెన్ కోప్ప చూడగానే అర్ధమయింది. లేబర్ రూంలో కెళ్ళి ఓ అరగంట తరువాత తిరిగొచ్చిన డాక్టర్ లలిత కుర్చీలోకూర్చొని 'కేస్‌షీట్' వ్రాయటానికి ఉపక్రమిస్తూ అడిగింది.

"అసలేంజరిగింది?" రామనాథం చెప్పేస్థితిలో లేడు. దూరపు బంధువు ఎవరో ముందుకు వచ్చింది.

డాక్టర్ పెళ్ళకూరు జయప్రద

ంతూవాళ్ళను వెటకిస్తున్నాడు. అయినా వాళ్ళు ప్రాధేయపడుతునారు. కానివాళ్ళు రూల్సు మాట్లాడుతున్నారు స్ట్రెచర్ మీద మనిషి కళ్ళుతేలేస్తూంది స్ట్రెచర్‌ప్రక్కన ఆమె తలకళ్ళలో కళ్ళుపెట్టి శవలా నడుస్తున్న టీచర్ రంగనాథం ఎదురువస్తున్న డాక్టర్ లలితకు నమస్కారం చేశాడు. ఆ నమస్కారంలో తన కోరికలన్నీ ఏకమై భార్య ప్రాణదానం కొరకు యాచన మాత్రమే మిగిలింది. డాక్టర్ లలిత నమస్కారాన్ని అందుకోలేదు. పేషంట్ దగ్గరగా గలగబానవది కళ్ళమీద వేలుపెట్టి కనుబొమ్మలు మడిచింది.

"కమాన్ క్విక్, తొందరగాపట్టండి. స్టాఫ్! సెలైన్ సెట్ రెడీచేయండి. 'బ్లడ్ ఫార్ గ్రూపింగ్ అండ్ క్రాస్ మ్యాచింగ్ తీసి సెలైన్ స్టార్ట్ చేసేయండి. బ్లడ్ బ్యాంకుకు శాంపిల్స్ పంపాలి. ఊం క్విక్."

ఆమెచేసే సందావిడికి అర్థం అతనికి భార్యని తనవూరులో రక్తపు మడుగులో


"ఈరోజు ఉదయం ఉన్నట్లుండి కొళాయి త్రిప్పినట్లు రక్తం పోయిందమ్మా. మొన్ననే తొమ్మిదవనెల వచ్చింది"

"ప్రొద్దునవగా రక్తం పోతే ఇప్పటి వరకూ ఏమి చేస్తున్నారమ్మా" విసుక్కుంది లలిత. ఆ విసుగు వెనుక అ పేషంట్ దౌర్భాగ్యానికి చింత. అలా ఆలాగ్రత్త చేసిన బంధుజనం మూర్ఖత్వానికి జాలివున్నాయి.

మరోవ్యక్తి మొదలెట్టాడు. "లేదమ్మ గారూ అటు రకతం పోటం చూసిననేను ప్రెసిడెంటు గారింటికి లగెత్తాను. ఆ బాబు కొక్కడికే కారుందేది. వాళ్ళ అమ్మాయి ఈరోజే సైకిలుకి బిల్లిత్తాందంట. ఆమె గారికి కారు పంపాలంట. ఈలు లేదన్నాడు. గంగబా ఎడ్లబండి కట్టించి రోడ్డుజంక్షన్ కాడికొచ్చాము. ప్రతి బస్సు లోనూ కాళ్ళట్టుకొని బతిమలాడాను. చిన్నమెత్తు లాగాలేదు. వాళ్ళమట్టుకేమి పెంతారు. నరే పోతాంబే బస్సు వస్తదని దాంట్లోనే తీసుకొచ్చాము. బస్సు మాత్రం

-తారవ 8 వ పేజీలో

ఇది కథకాదు....



దువ్వూరు సూరారెడ్డి. రామకృష్ణారెడ్డిగారల
సహోదరుడు
నిష్కళంక, నిస్వార్థ గ్రామాభ్యుదయ సేవాపరాయణుడు
శాంత స్వభావుడు

దువ్వూరు రాజగోపాలు రెడ్డి
తే 20.4.77 దీ అకాలమృత్యువు పాలైనారు.

వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక.
వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి.

ఇట్లు,
మిత్రబృందము
గుడిపాటిపాలెం

గూడూరు ఎల్. ఎం. బి. ఇష్టారాజ్యమైపోయిందా?

ఎన్నాళ్ళూ రహస్యాలుగా దిట్టంగా వుంచేసిన జిల్లాలో గూడూరు భూమి అభివృద్ధి బ్యాంకు ఒకటి. జిల్లాలో ఎన్నో సహకార బ్యాంకు లున్నాయి; ప్రతిరోజూ పార్టీలున్నాయి, గ్రూపులున్నాయి, రాజకీయాలున్నాయి. కాని గూడూరు భూమి అభివృద్ధి బ్యాంకు వలె రెండు రోజుల కొకసారి వివాదపడుతున్న బ్యాంకు మరొకటి లేదేమోననిపిస్తుంది. కేవలం రాజకీయ స్పర్థల వల్ల రభసకెక్కుతున్నదేమోనని యిదివరకనుకున్నాం; కాని యిప్పుడు ఆ అభిప్రాయం మార్చుకోవలసి వస్తున్నది. కలెక్టరుగా శ్రీ పార్థసారథి ఆ బ్యాంకి అన్యాయ పరిపాలనను గూర్చి నివేదిక పంపి, ఆ పాలకవర్గాన్ని తీసివేయమని సిఫారసు చేశారంటే, తొందరపాటుతో చేశారనుకున్నాం. కాని అది పొరపాటు అభిప్రాయమని యిప్పుడు రుజువవుతున్నాయి. ఈ క్రింది వివరాలు చదివితే మీకే తెలుస్తుంది.

గూడూరు భూమి అభివృద్ధి బ్యాంకు వివిధన మేనేజరు శ్రీ సి.హెచ్. మధుసూదన రావు సస్పెండు చేయబడ్డారు; ఆయన స్థానంలో శ్రీ ఎం. వి. సుబ్బారావు నియమించబడ్డారు. సుబ్బారావు ఛార్జి పుచ్చుకున్నాడు కాని, సస్పెండు కాబడిన మధుసూదనరావు ఈనాటి వరకు (27 తేదీ వరకు) ఛార్జి అప్పగించలేదు. సస్పెన్షన్ ఆర్డరు వచ్చింది 20 తేదీ; వారం రోజులు గడచినా ఛార్జి యివ్వలేదన్నమాట.

మధుసూదనరావుమీద, గూడూరు బ్యాంకి అక్రమ పాలనమీద రాష్ట్ర బ్యాంకికి పిర్యాదులు పోయినట్లున్నాయి. పాటిమీద బ్యాంకి మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎన్. ఎ. హెచ్. రజ్వి విచారణ జరిపి పోయి, సస్పెన్షన్ పత్తరువు పంపారు. ఇక పూర్తి విచారణ జరగవలసివున్నది. ఈ మధుసూదనరావు ఆ

జిల్లావార్తలు

బ్యాంకులోనే వాల్యుయేషన్ ఆఫీసరుగా వుండి, 1976 లో ప్రమోషన్ పొంది వివిధన మేనేజరు అయ్యారు.

అనధికారికంగా తెలుస్తున్న దాన్నిబట్టి, గత కొన్నిమాసాలుగా ఆ బ్యాంకు పరిపాలన స్వేచ్ఛావిధ్యంగా వున్నట్లుంది. తుపాను రుణాలక్రింద ఆ బ్యాంకుకు 50 లక్షల రూపాయలు కేటాయింపు జరిగింది; అందులో 24 లక్షల రూపాయలు అప్పులు బట్వాడా చేయబడినట్లున్నాయి. ఆ పంపకంలో జరిగిన లొసుపాట్లే మధుసూదనరావు సస్పెన్షన్‌కు దారితీసినట్లుంది.

అసలు మొదటి సంగతి మధుసూదనరావు గూడూరు బ్యాంకిం కొన్నిమాసాలపాటు నెల్లూరుకు మార్చేశారట. ఫిబ్రవరి మార్చినెలల్లో ఆ బ్యాంకి కార్యకలాపాలన్నీ నెల్లూరునుండే జరిగాయట. సిబ్బంది గిబ్బంది యావత్తు హోటళ్ళలో మకాం పెట్టి, దరఖాస్తులు మంజూరు చేయడం మొదలు, బాండ్లు రిజిస్టర్ చేయడం మొదలు, చెక్కులు జారీచేయడం వరకు నెల్లూరులోనే జరిగిపోయిందంటున్నారు. కొందరు 10 వేల రూపాయలు అప్పుకోరితే, రెండు మూడువేలు మాత్రమే శాంక్షన్ చేయడం జరిగిందట. కొందరికి అడిగిన మొత్తాలకంటే ఎక్కువగా యివ్వడం జరిగిందట. మరీ ఆశ్చర్యాన్ని కల్గించే విషయం అసలు శాంక్షన్ అనేది లేకుండా కొందరికి డబ్బివ్వడం జరిగిందంటున్నారు. మరో విచిత్రమైన విషయం శాంక్షన్ చేసిన అప్లికేషన్లు కొన్ని లేవంటున్నారు.

మరో విడూరమైన విషయం - గూడూరు అభివృద్ధి బ్యాంకి వారిచ్చిన కొన్ని చెక్కులు, వారి లెక్కలో డబ్బులేక, క్యాష్ కాలేదంటున్నారు. ఋణాల పంపకం ఎంత నిర్లక్ష్యంగా,

—తరువాయి 11 వ పేజీలో

మాటకచేరి

'ఎ ప్రిజన్ డైరీ'- జైళ్ల దుర్భర పరిస్థితులకొక దర్పణం!

'A Prison Diary' అనే పేరుతో పట్టుమని పాతిక పేజీలైనాలేని ఉద్గ్రంథం ఒకటి ఇటీవల విడుదలయింది. ఎమర్జెన్సీ పుణ్యకాలంలో, చేయని నేరానికి ఆధారం లేని ఆరోపణలకు పిలిచినవారి అకారణాగ్రహానికిగురై, జైలుపాలై, మానసికంగా శారీరకంగా అనేకానేక వ్యథలకులోనై, కటకటాలకి వగచిన మనిషిగా విడుదలయి, ఈ స్వతంత్ర భారతావనిలో స్వేచ్ఛగా మరణించే హక్కును మాత్రం పొంది కన్నుమూసిన శ్రీమతి స్నేహలతారెడ్డి జైలు డైరీ అది. కర్నాటక రాష్ట్రంలోని 'హ్యూమన్ రైట్స్ కమిటీ' వారు ప్రచురించారు.

స్నేహలతనుగూర్చి, జైల్లో ఆమెపడిన బాధలను గురించి ఇప్పటికే పత్రికలలో చాలా వచ్చింది. బరోడా డైనమైట్ కేసు సాకుతో 1976 మే 1 తేదీన ఆమెను అరెస్టుచేయడం, ఏ నిందా మోపకుండా ఏ ప్రశ్న అడక్కుండా చట్టబద్ధమైన ఏ చర్యతీసుకోకుండా ఆమెను జైల్లో నిష్కారణంగా నిర్బంధించడం, అసలే అంతంతమాత్రంగావున్న ఆమె ఆరోగ్యం ఆ జైలుగోడలమధ్య మరింత దిగజారినా అధికారులు ఏమీ పట్టించుకొనక పోవడం, కడకు డిసెంబరు 14 తేదీన పెరోల్‌మీద వదిలిపెట్టడం, జనవరి 13తేదీన డిటెన్షన్ను రద్దుచేయడం, మరొక వారంరోజులకే-20 తేదీన-ఆమె మరణించడం-ఈ సంఘటనలన్నీ సెన్సార్‌షిప్ తొలగిన తర్వాత కొన్ని పత్రికలలో వివరంగానే వచ్చాయి. 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో యు. ఆర్. అనంతమూర్తి రాసిన ఒక వ్యాసంలో స్నేహలత మరణానికి కారణమేమిటి?- అని ఒక ప్రశ్న వేసుకొని, జైల్లో ఆమె మానసికంగా అనుభవించిన బాధలు, కనీస చికిత్సఇయినా లేని అస్త్మా జబ్బు, జైలు అధికారుల నిర్లక్ష్యం దౌర్జన్యం దుర్మార్గం-ఇవన్నీ కారణాలే నన్నాడు. స్నేహలత డైరీ చదివితే అనంతమూర్తి రాసిందాంట్లో ఒక అక్షరంకూడా పొల్లులేదని తేటతెల్లమవుతుంది. రోజూ తాను పడేబాధలు అనుభవించే వ్యథలు ఎవరితోనూ చెప్పుకోలేక, చెప్పుకొనే అవకాశంలేక, దుర్భరమైన జైలు జీవితంమీద తన ఆక్రోశాన్ని, అక్కడ జరిగే అన్యాయాలమీద తన ధర్మకోపాన్ని మరే విధంగానూ వ్యక్తం చెయ్యలేక, ఆ డైరీలో ఆమె ఏమంటున్నదో వినండి—

"గోపి"

—తరువాయి 12 వ పేజీలో

నెల్లూరీయులకు రెండు ముచ్చటైన కానుకలు!

దక్షిణ రాష్ట్రాలలో రెడీమేడ్ దుస్తుల తయారీలో
పనితనము, పేరు ప్రఖ్యాతులు పొందిన

యూసఫ్ డ్రస్సస్ (మద్రాసు) వారు

తమ రిటైల్ షో రూమును నెల్లూరు నడిబొడ్డు జె. వి. బిల్డింగ్సులో
ప్రారంభించామని తెలియపరచుటకు సంతసించుచున్నారు.

ఫ్యాక్టరీరేట్లతో, చూడముచ్చటైన డిజైన్లలో పిల్లలకు
బాబా సూట్, ఫ్రాక్స్, గౌన్లు, స్ట్రెచ్
లాన్ సెట్లు, స్త్రీలకు బ్రాసరీస్, కలర్-
తెలుపు లంగాలు మరియు బనియన్స్
డ్రాయర్లు లభ్యమగును.

యూసఫ్ డ్రస్సస్
19, వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్: 1896.

ఒకసారి విచ్చేయండి

అందరిని ఆకర్షింపబడు అందమైన వస్తువులు:-

ఆడవారికోసం ఆకర్షణీయమైన ఆభరణాలు
అతివల మురిపించే నాజూకైన గాజులు
అందచందాలు తీర్చిదిద్దే టాయిలెట్ సామాన్లు
అమ్మాయిలకోరే హ్యాండ్ బ్యాగ్స్
వివాహాది శుభకార్యాలకు వలయు ప్రెజంటేషన్స్
సూట్‌కేసులు, ప్లాస్టిక్ సామానులు

మొదలగు ఫ్యాన్సీవస్తువులు సరసమైన
ధరలకు లభించును.

జరీనా ఫ్యాన్సీస్
18 వెంగళరావు బిల్డింగ్స్
ట్రంకురోడ్డు - నెల్లూరు
ఫోన్: 1896.

మా అభివృద్ధికి తోడ్పడండి

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

మంత్రులు

పాడి-పశువు మంత్రి శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు మే 1వ తేదీ వుదయం నెల్లూరు పాలప్రాజెక్టు విస్తరణకు శంకుస్థాపన చేస్తారు. ఈ రోజు కావలి పాల శీతలీకరణ కేంద్ర ప్రారంభోత్సవసభకు అధ్యక్షత వహిస్తున్నారు. రేపు వెంకటగిరి సందర్శిస్తారట.

మనవాళ్లు స్పీకరు శ్రీ దశరథరామరెడ్డి, మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి నెల్లూరు మకాంలో వున్నారు.

బారు విందులో మద్రాసు న్యాయమూర్తి

మన లాయర్లు ప్రతియేటా విధిగా తప్పనిసరిగా జరుపుకొనే ఏకైక సంబరం – బార్ డిన్నరనబడే సాంవత్సరిక విందు, దాంతో పాటు నాటకాల వినోదం. ప్రతిసంవత్సరం సీనియారిటీ క్రమంలో ఒక్కొక్క లాయరు పైన పడుతు:టుంటుంది విందుభారం. ఎంత లేదన్నా 2 వేల రూపాయలకు తక్కువ కాకుండా ఖర్చు అవుతుంటుంది. అంతఖర్చు చేసి ఒక్కపూట విందారగించకపోతే, ఆ డబ్బుతో మరేదైనా ఉపకారం చేయవచ్చు గదా– అని మనం ఉచిత సలహాయిచ్చినా ప్రయోజనం లేదు గనుక గమ్మునుందాం.

మొన్న 23 తేదీ మద్రాసు న్యాయమూర్తి శ్రీ టి. రామప్రసాదరావు ముఖ్య అతిథిగా, ఆ ధావిధి సన్మానాలు పటావిష్కరణలు నాటకాలతోపాటు బారుగా జరిగిన బారు డిన్నరకు హోస్టు శ్రీ టి. రామమూర్తి.

న్యాయవాదులకు న్యాయమూర్తులకు మధ్య సత్సంబంధాలు సదవగాహన వుండాలని, ఒకరికొకరు సహకరిస్తుండాలని శ్రీ రామప్రసాదరావు అన్నారు. లాయరుగా యాభయ్యేళ్లు పూర్తిచేసుకొన్న –అంటే గోల్డెన్ జూబ్లీ జరుపుకొన్న శ్రీ మోపర్తి రామకృష్ణయ్యను శాలువాతో సన్మానించారు.

ఈ బార్ డిన్నర్లో ఒక మంచి సంప్రదాయాన్ని పాటిస్తున్నారు–ఆ సంవత్సరం మరణించిన లాయర్ల చిత్రపటాలను ఆ రోజున ఆవిష్కరింపజేస్తారు. ఈ సారి శ్రీ కె. పి. రాఘవయ్య, శ్రీ పి. రాధాకృష్ణగుప్త ఫోటోలు ఆవిష్కరించారు.

రామమూర్తిగారి వృష్టాన్నభోజనానికి ముందు కుమారి హేమలత స్వర్ణలత నృత్యం, తర్వాత లాయర్లనాటకాలు– 'శక్క' దొరకలేదట, 'సమాధి' చేశారు; శికోమణి నాడించారు. రెండూ బాగానే వున్నాయి. కోవూరు లాయరు గుమాస్తాలు కింతార్జునీయం వేశారు. ఫర్వాలే.

' ' '

26 తేది కాళహస్తీయంగా వచ్చిన ఆం. ప్ర. హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎస్. హెచ్. షెల్‌కు లాయర్లు కమిటీ ఆఫ్ హోస్టస్ (ఆతిథేయ సంఘం అనల్నా?) టీ యిచ్చింది.

నిప్పో గొడవ

నిప్పో బ్యాటరీ ఫ్యాక్టరీ నుంచి రెండేళ్ళ క్రితం తొలగించబడిన 17 మంది కార్మికులను తిరుగా పనిలోకి తీసుకోవాలనే సమస్య చర్చలు విఫలమై, ప్రత్యక్షచర్యకి దారితీసింది. 25 తేదినుండి ఫ్యాక్టరీ ముందు రిలే నిరాహారదీక్షలు ప్రారంభమయ్యాయి; ప్రశాంతంగా జరుగుతున్నాయి. అయితే ఈ నిరాహారదీక్షలలో పాల్గొంటున్నవారు ఫ్యాక్టరీ వుద్యోగులు కాదు; బయటవారు. ఫ్యాక్టరీమాత్రం మామూలుగా పనిచేస్తున్నది.

అన్ని పార్టీల ప్రతినిధివర్గం ఒకటి ఫ్యాక్టరీ అధికార్లను కలుసుకొని సామరస్య కృషి జరిపింది. మేనేజింగ్ డైరెక్టరుగారితో మాట్లాడి చెప్తానన్నారట నిప్పో అధికారులు. ఒక అధికారి ఓబులరెడ్డిగారి వద్దకు వెళుతూనే పోయినట్టుంది. రేపోమాపో ఆ చర్చల ఫలితం తెలియవచ్చు.

తొలగించబడిన 17 మందిలో 4 గురు వేరే వుద్యోగుల్లో వున్నారట; మిగ్గురిమీద క్రిమినల్ కేసులున్నాయి. ఆ ఏడుగుర్ని మినహాయించి మిగిలిన 10 మందిని చేర్చుకోమంటారు కార్మిక నాయకులు. ప్రస్తుతం ఒకరిని, తర్వాత మరొకరిని, మొత్తం నలుగురినైతే చేర్చుకోగలమంటుందట మేనేజ్‌మెంటు. అక్కడ నిలబడివుంది సమస్య. ఏదైనా రామాయణం ఒకటి మధ్యస్తంవంటిదివచ్చి, శాంతంగా పరిష్కారమైపోతే బాగుంటుంది. ఈ సమస్య పెద్దది కావడానికిగాని, పక్షపాతంగాని అవకాశమివ్వకుండడం మంచిదని ఓబులరెడ్డిగారికి మా సలహా.

కె. వి. ఆర్. స్కూలు

కీ. శే. కె. వి. ఆర్. వదాన్యతతో, ఆయన 25వేల రూపాయల ఖర్చుతో విరాళంలో, తిప్పరాజువారి వీధిలో వెలసిన లక్షరూపాయల మునిసిపల్ ప్రాథమిక పాఠశాల భవనానికి 21తేది స్పీకరు శ్రీ రేబాల దశరథరామరెడ్డి ప్రవేశోత్సవం జరిపారు. ఈ భవనానికి శంకుస్థాపన చేసింది కూడా ఆర్. డి. ఆర్. గారే. సభకు కలెక్టరు శ్రీ అన్నవరావు అధ్యక్షత వహించారు. మునిసిపల్ కమీషనరు శ్రీ నాగేశ్వరరావు శ్రీ కె. వి. సుబ్బారెడ్డి వుపన్యసించారు.

దశరథ రామరెడ్డిగారు కె. వి. ఆర్. దాతృత్వాన్ని, దొడ్డతనాన్ని కొనియాడుతూ వారు సజీవులైవుంటే నెల్లూరు మునిసిపల్ చైర్మన్‌పదవి వారిని వరించివుండేదన్నారు. ఈ పాఠశాల అప్పర్ ప్రయిమరీ స్కూలు కావాలని ఆశీర్వదించారు.

భవనాన్ని చూస్తే లక్ష రూపాయలైనదని పించడంలేదు. ప్లాన్సు, డిజైన్లు ఎవరివో గాని, భవనం అందంగాలేదు. ఆకర్షణీయంగానూలేదు. లారీ సాయిల్ అని సాంకేతిక పలకలేమిటో, భవనాన్ని మామూలుగాకాకుండా కాలమ్స్ పద్ధతిలో కట్టవలసి వచ్చిందని పెద్దరూములు వేయవలసి వచ్చిందని, అందువల్ల ఖర్చుపెరిగిందని కమిషనర్ నాగేశ్వరరావుగారంటారు. ఏమైనా లక్షరూపాయలు దాటు ఖర్చవదంలో లేదు!

అజ్ఞాతదాత

మాజీ ఎసెంబ్లీ సభ్యులు, ప్రస్తుతం నెల్లూరు మైకాకార్పొరేషన్‌లో వుంటున్న శ్రీ ఎం. అద్దయ్య, ఆరవి డొనగర్‌లో తనకున్న 70 అంకణాల స్థలాన్ని, స్వర్గీయ డాక్టరు పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి పేరుతో స్కూలు పెట్టడానికి మునిసిపాలిటీకి దానం చేశారట. 30 వేలు విలువచేసే స్థలం ఇది. దానం అంటే యిది దానం. ఆ అజ్ఞాతదాత శ్రీ అద్దయ్యను మనసారా అభినందిస్తున్నాము.

సన్మానాలు

సన్మానాలు సత్కారాల వార్తలు చాలా వున్నాయి. బాగా పాతబడినవి పోగా, మిగతవి మాత్రం వినండి–

ట్రెయినింగ్ కాలేజి లెక్చరరు శ్రీ ఇలపావులూరి కామేశ్వరరావు 7, 8 తేదుల్లో టౌనుహాల్లో, వర్తమాన సమాజానికి వ్యాస సంగీతత్రయాన్ని గూర్చి రసాత్మకంగా ఉపన్యసించి ఆడిటర్ శ్రీ వంగాల్న్నల జానకిరామయ్య సన్మానాన్ని స్వీకరించారు. జానకిరామయ్యగారు ప్రతి సంవత్సరం వర్తమానసమాజ యాజమాన్యాన వాగ్గేయకారుల సంస్మరణసభ జరిపి, సంగీతకారులను సన్మానిస్తానని ప్రకటించారు.

' ' '

17తేది పోతనజయంతి. వేదసంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. ఎస్. రామానుజాచార్యులు అధ్యక్షత వహించారు. శ్రీ చదలవాడ జయరామశాస్త్రి ఉపన్యసించి, స్వర్గీయ అక్కిలి మల్లికార్జునయ్య సన్మానాన్ని స్వీకరించారు.

' ' '

మన 'శివారెడ్డి' ని 16 తేది తిక్కన సాహిత్య సదస్సు అధ్యర్యంలో, శ్రీ సం. మల్లికార్జునరావు అధ్యక్షతన లాయరు శ్రీ ఎం. సుందరాచారి ఘనంగా సన్మానించారు. శ్రీ బండి నాగరాజా, శ్రీ బ్రహ్మారెడ్డి శాస్త్రాలు శివారెడ్డి పద్యాలనుగూర్చి మాట్లాడారు.

మనకాంటి పండుగలు

తోకు అకాడమీ సభ్యత్వాల దోరులో వున్న శ్రీ బడి గురవారెడ్డి 'మనకాంటి పండుగలు' నే పేరుతో మే 4 తేది నుండి 8 తేది దాకా టౌనుహాల్లో మూడు నందులు కల్గి దబోతునాడు.

4 తేది శ్రీనాథు గూర్చి శ్రీ ఎల్లారావు శ్రీనివాసరావు ప్రసంగం. 5 తేది శ్రీ నరాల రామరెడ్డి అష్టావధానం ఫీటు; 6 తేది ఉదయం కవితాగోష్ఠి. సాయంత్రం సాహిత్యగోష్ఠి; 7 తేది తులసీ జలంధర నాటకం, సన్మానాలు వగైరా; 8 తేది రామాయణ కల్పవృక్షం మీద శ్రీ దివాకర్ల వేంకటావధాని ఉపన్యాసం.

మొత్తానికి అతా దావా

నరసింహులు కొండ

నరసింహుల కొండ తిరునాళ్ళ 28 తేది ప్రారంభమైంది. మే 3 తేది బంగారు గరుడసేవ, 4 తేది కళ్యాణం, 5 తేది రథోత్సవం.

సవరణ

26 తేది మోమిడి రోడ్డు వద్ద లారీ ప్రమాదంలో మరణించిన వ్యక్తి పేరు దువ్వూరు గోపాలరెడ్డి (35) పోయినవారం పొరపాటున కృష్ణారెడ్డి అని అచ్చయింది.

నెల్లూరు బజారు

మొలగొలకులు (పాతవి) పుట్టి రు		1180-00
,,	(కొత్తవి)	900-00
2508		860-00
దొంగసంబర్లు		840-00

ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్లు



బాబు ఎలక్ట్రానిక్సు
రాపువీధి - నెల్లూరు
ఫోను : 1212

తక్కువ ధర!

మేలురకం పాలిథీన్ సంచులు, కాఫీ పొడకు బ్యాగ్సు షీటు మరియు 'డైగన్ స్పాట్' బ్రాండు ప్లాస్టిక్ లేను తక్కువ ధరలకు దొరకును

ఎ. యస్. ప్లాస్టిక్స్
ఫోను : 335
సంతపేట – నెల్లూరు.

షాపురూములు అద్దెకు ఇవ్వబడును

నెల్లూరు చిన్నబజారు మరియు కోవూరు బజారులో ప్రస్తుతం ఫ్యాన్సు మరియు మెడికల్‌గా వున్న షాపురూములు ఫర్నిచర్‌తో సహా ఇవ్వబడును.

వివరములకు:
లేఖ్ రాజ్
డిల్లీక్లాత్ స్టోర్సు చిన్నబజారు-నెల్లూరు.

శ్రీ క్రిష్ణా ఫైనాన్సు కార్పొరేషన్
(రిజిష్టర్డు నెం. 3371)
3/21, స్టోనుహౌస్‌పేట-నెల్లూరు-524002
(ఆంధ్రప్రదేశ్)

31 వ డ్రా 25-4-77 తేది
ఒక్కొక్కరికి రూ 310 వంతున
1) నెం 18 ఆరేటి లింగాలు శెట్టిగారు వెనమడుగు.
2) నెం 122 పూనూరు రమాదేవిగారు కోవూరు.
3) నెం 729 ఉపకొండ రాదయ్యగారు కోవూరు.

కొండా రామసుబ్బారెడ్డి
మేనేజింగ్ పార్టనర్

అన్నీ నెల్లూరు కథలే...
అన్నీ నెల్లూరు సంగతులే...

★ నెల్లూరు ఎప్పుడు పుట్టిందో మీకు తెలుసా? ఏయేరాజుల పాలనలో ఎన్నెన్ని రూపాలు మారిందో మీరెరుగుదురా?

★ చరిత్ర చిన్నచూపు చూడకుండా వుంటే, లేకుంటే మన దుగరాజపట్నం చెన్నపట్నం అంతటి మహానగరం అయివుండేది. వింటారా ఆకథ?

★ ఒకవైపు కరుడుగట్టిన సంప్రదాయం, మరోవైపు మొగ్గతొడుగుతున్న ఆధునికత... ఈ రెండూ చిత్రంగా పెనవేసుకొనసాగిన నెల్లూరు సంస్కృతి సాహిత్యాల కథా కమామీషు వింటారా?

★ కరవు కాటకాలకు పుట్టిల్లు నెల్లూరు జిల్లా. 'గుంటూరు కరువు' రోజుల్లో నట, నెల్లూరు వీధుల్లో ఎక్కడ చూచినా శవాల గుట్టలే నట! వాటిని దాటుకొని నడవడం దుస్సాధ్యంగా వుండేదట. ఆ కరువుగాథలు వింటా...?

★ కలెక్టరు స్టోనుహౌస్ హయాంలో నెల్లూరు రామరాజ్యంగా వర్ధిల్లిందట. ఆయన ధర్మపాలనలో నెల్లూరులో 'నెలకు మూడువర్షములు చక్కగా కురుస్తు' వట. ఆయన కట్టించిన స్టోనుహౌస్‌పేటలో ఒక పెద్దకోనేరు వుండేది. అందులో రంగడి తెప్పతిరునాళ్ల ఉత్సవం జరుగుతుండేది. ఇప్పుడేమైపోయిందా కోనేరు? దాని పుట్టుపూర్వోత్తరాలేమిటి? చదవండి–

జమీన్ రైతు ఉగాది సంచిక

ప్రతిఒక్కరూ కొనదగిన, చదువుకొనదగిన, పదికాలాలుపాటు పదిలపరచుకొనదగిన సంచిక....కాదు....చారిత్రక గాథల సంచికలో ఇట్లాంటి ఆసక్తికరమైన విషయాలింకా ఎన్నో!!

ముఖచిత్రంలో మహాకవి తిక్కనను చూస్తుంటే ముద్దుపెట్టుకోవడం లేదు, దణ్ణం పెట్టాలనిపిస్తుంది.

వెల....నాలుగు రూపాయలే!

'ఊరుతరిమేసింది'

ఈ సంచికలో డాక్టరు పెళ్ళకూరు జయప్రద వ్రాసిన 'ఊరుతరిమేసింది' అనే కథను ప్రకటించాము. ఇదే కథ 'ఆంధ్రజ్యోతి' వారపత్రికలో కూడా ఈ వారమే పడింది. ఆమె ఆ పత్రికకు ఎప్పుడో పంపిందట; పంపినసంగతి కూడా మరచిపోయిందట. ఆ పత్రికలో ప్రకటింపబడదని మాకు పంపింది. కాని ఒకరికొకరికి తెలియకుండా రెండింటిలో ఒకేసారి ప్రకటితమయ్యాయి. ఇది ఆమె తప్పూకాదు, మా పొరపాటూ లేదు.

—సంపాదకుడు

మా టెలివిజను అమ్మకంలో మరో మలుపు

భారత్ ఎలెక్ట్రానిక్సు టెలివిజన్లతోబాటు "క్రౌన్" టెలివిజన్లకుకూడ మేము ఆథరైజ్డు డీలర్లుగా నియమితులమయ్యాము.

సర్వీసింగులో విశేష నైపుణ్యత మా ప్రత్యేకత.

ఎ. బి. టెలివిషను
A-9: అరవిందోనగర్ - నెల్లూరు - 524003
(ప్రగతి మా ధ్యేయం - సేవ మా కర్తవ్యం)

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీతరువాయి)

కావలసివుంది. ఇదే లక్ష్యంతో 1971లో ప్రపంచబ్యాంకుతో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టుకు 39 మిలియన్ల డాలర్ల ఆర్థిక సహాయం లభించింది కూడాను. ఈ ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టు సంవత్సరం క్రిందటనే పూర్తయి సుమారు లక్ష హెక్టార్ల భూమికి నీటి సదుపాయం లభించి వుండవలసి వుండగా, కేవలం 65,000 ఎకరాలకు మాత్రమే నీటి వినియోగం జరుగుతుండటం శోచనీయం.

ఇంకొన్ని మన రాష్ట్రంలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం నత్త నడకకంటే మరింత మందకొడిగా సాగుతున్నదని వేరుగా చెప్పనవసరం లేదు. అందువల్ల రైతులు ఎన్నో యిబ్బందులకు గురికావడం, ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలను కేవలం వడ్డీకూపేడా చెల్లించడం జరుగుతున్నదనికూడా వేరుగా చెప్పనవసరంలేదు. కాని యిప్పటికైనా ప్రభుత్వంవారు తమ పొరపాటును సవరించుకొని, ప్రాజెక్టుక్రింది ఆయకట్టు సత్వర అభివృద్ధికి తోడ్పడగలిగితే పూను కొన్నందుకు అభినందనీయులు.

★

ఈవారం విశేషాలు

(2వ పేజీ తరువాయి)

రాజా అనే ఇంజనీరింగ్ విద్యార్థిని 1976 మార్చిలో అరెస్టు చేశారు; అతని జాడ యిప్పటివరకు తెలియలేదు. అ ఖ్యాయి తండ్రి హైకోర్టులో దావావేశారు. హైకోర్టు రాజాను 21 తేది కోర్టులో హాజరు పరచమని ఆదేశించింది; అంతే కాదు అప్పటి హోం మంత్రిగా కరుణాకరణామీద తీవ్రంగా విమర్శలు చేసింది. దాంతో ఆతను పదవీత్యాగం చేయకతప్ప లేదు. ఆత్యయిక పరిస్థితిలో జరిగిన అత్యాచారాలకు బలి అయిన కాంగ్రెస్ నాయకుల్లో పాపం, కరుణాకరణా ఒక డయ్యాడు!

కరుణాకరణా స్థానంలో ప్రదేశ్ కాంగ్రెస్‌అధ్యక్షుడు ఆంటోని ముఖ్యమంత్రి అయ్యాడు. కరుణాకరణా మంత్రివర్గంలోని వద్యాలుగుమందిని ఆంటోని తన మంత్రి వర్గంలోకి తీసుకున్నాడు. అంటే కరుణాకరణా తప్ప, ఆయన మంత్రివర్గం అట్లనే వుందన్నమాట!

ఇంజనీరింగ్ విద్యార్థి రాజాను ప్రభుత్వం కోర్టులో హాజరుపరచలేక పోయింది. సజీవుడుగా లేడేమో.పాపం!

* * *

పాకిస్థాన్ సంక్షోభంలోవుంది. భుట్టో మీద తిరుగుబాటు దినదినానికి ఎక్కువవు తున్నది. పరిణామాలు ఎట్లా వుండబో తాయో మరి!

బాంగ్లాదేశ్‌లో ప్రెసిడెంటు మారాడు; ప్రెసిడెంటుకూడ సైనికనాయకుడేననుకోండి! ఆయన ఆ దేశ రాజ్యాంగంలో 'సెక్యులర్' అనే మాటను తొలగించాడట. అంటే బాంగ్లాదేశ్‌కూడా యిక మతాతీత రాజ్యం కాదన్నమాట; పాకిస్థాన్‌వలె ఇస్లామిక్ రాజ్యమే.

బాంగ్లా విమోచనానికి భారతదేశం పడినశ్రమ, చేసినత్యాగం బూడిద లో పోసిన పన్నీరే అయిందన్నమాట!

తమిళనాడులో ద్రవిడకజగం, ద్రవిడ మున్నేత్ర కజగంగా, ద్రవిడ కజగంగా మొదట రెండైంది; తర్వాత ద్రవిడకజగం రెండుముక్కలైంది - డి. ఎం. కె., ఎ. డి. ఎం. కె. లుగా. ఇప్పుడు మరో శకలం డి. ఎం. కె. నుండి వేరైంది. నెడుంచెళియన్ నాయకత్వంకిందమంది డి.ఎం.కె.కు తిలోదకాలిచ్చి 'మక్కల్ డి. ఎం. కె.'గా కొత్తపార్టీ ఏర్పాటు చేశారు.

పార్లమెంటులో డి. ఎం. కె. మాజీ నాయకుడు ఎరా సెళియన్ డి.ఎం.కె. కు రాజీనామా యిచ్చి జనతాపార్టీలో చేరాడు. డి. ఎం. కె. లో ఆ విరుకు కరుణానిధి మింగేట్టున్నాడు!

★

మాటకచేరి

(12వ పేజీ తరువాయి)

పింపజేసింది; మేమూ మనుషులమేననే వ్యక్తిత్వం వాళ్ళలో రంగరించిపోయింది.

మరి ఈ సంస్కరణ ప్రతి జైల్లోను జరగాలి. స్త్రీలవిషయం లోనేకాదు, పురుషులనుకూడా పురుగుల మాదిరి చూసే పద్ధతిపోవాలి. నేరాన్ని శిక్షించి నేరస్థుణ్ణి సంస్కరించే విధానంరావాలి. చేసిన నేరానికి జైలుశిక్ష విధిస్తున్నారు-సరే; ఆ జైల్లో కూడా మళ్ళీ శిక్షలను భరించాలంటే- ఎక్కడి న్యాయంఇది? జైల్లో వుండడమే శిక్ష. ఆది చాలనన్నట్టు, జైల్లో ఉన్నవాళ్ళు మనుషులేకానట్టు అధికారులే వ్యవహరిస్తే, ఇకదిక్కెవరు? మనుషులు కాదుగదా, కడకు జంతువులుకూడా తిన లేని తిండి యింతపడేసి, పొద్దస్తమానం వాళ్ళచేత వెట్టిచాకిరి చేయించి, ఆ శ్రమకు ప్రతిఫలంగా ఒక పైసా అయినా ముట్టజెప్ప కుండా, పైగా పశువుల కంటే హీనంగా చూస్తే, ఇక ఆ అదృష్టహీనుల్లో మార్పు ఎట్లావస్తుంది? వాళ్ళెట్లా బాగుపడ్తారు? చేసిన నేరానికి వాళ్ళలో పశ్చాత్తాపం కల గకపోగా, మనుషులు మరింత మొద్దు బారిపోయి, కఠినులైపోయి, సికిన్నగా మారిపోయి, చట్టంమీద మానవజాతి మీదా విశ్వాసం కోల్పోయి మరింత దిగజారారే తప్ప, సంస్కారవంతులు కాలేరుగదా?

అట్లా మనుషుల్ని పశుప్రాయులుగానో నానారకం మనుషులుగానో మార్చడాని కేనా ఈ జైళ్ళుండేది? అందుకేనా మన న్యాయస్థానాలు శిక్షలువిధిస్తుండేది? ఏదో ఒక బలహీనతవల్లనో, ఉద్రేకంలోనో నేరంచేస్తే, దానికి శిక్ష మానివేసి రాయిగా మార్చడమా? జైళ్ళల్లో పడినంతమాత్రాన మనుషులు మనుషులుకాకుండా పోతారా? వాళ్ళకువ్యక్తిత్వం, ఆభిమానం, అనురాగం వుండవా? వాళ్ళకోసం నేరప్రవృత్తిని తొలగించి, ఉత్తమ మానవులుగా మార్చేట్టు చేసి వెలుపలికి పంపవలసిన బాధ్యత ప్రభుత్వంమీదలేదా? నేరస్థులను దయతో సానుభూతితో ప్రేమతోచూస్తే, మళ్ళీ వాళ్లు నేరంచేయడానికి పూనుకొంటారా? అటువంటి మానసిక పరిణామం కల్పించే వైద్యశాలలుగా మనజైళ్ళు రూపొందాల్సిన అవసరంలేదా?

మారుతున్న సమాజంతోపాటు మన పద్ధతులూ, మనశిక్షాపద్ధతులూ మారాలి. స్నేహలత జైలులో ఇక చోట అంటుంది– "Sometimes I wish I had really done something to deserve my imprisonment" ఈ భావం గర్హనీయమేకాదు, దోషికూడా కలగనివ్వకూడదు. జైలునుంచి విడుదలైన వ్యక్తి తన జైలుజీవితాన్ని అసహ్యించు కొనేట్టు, సిగ్గుపడేట్టు, కోపగించు కొనేట్టు జైళ్ళు తయారుకావాలి.

స్నేహలత జైలుడైరీవంటి సామాజిక రచనలు యింకాయింకా వస్తేనన్నా ఈ జైళ్ళు, జైళ్ళ పరిస్థితులు, అధికారుల ప్రవర్తన, ఆ కఠినమైన నిబంధనలు మారు తాయేమోననిపిస్తుంది. విప్లవ రచయిత కె. వి. రమణారెడ్డి తన ఆరవైరోజుల జైలు అనుభవాలను 'డెబిన్యూజైల్' అనేపేరుతో వ్రాసిందివస్తోన్నాడు. అందులో ఎన్నో కథలు - ఆ వ్యథా యన చెప్తుంటేనే హృదయం ద్రవించిపోతుంది, రక్తం మరిగిపోతుంది- ఎన్నో సంఘటనలు ఉండబోతాయి. అటువంటి పుస్తకాలవల్ల జైళ్ళలో ప్రగతి అభ్యాసం వస్తేతులు బాగుపడక పోదే... అంతకంటె సాహిత్యప్రయోజనం ఏముంది? ★

పూర్ణాశ్రమము

(రిజిస్టరు)

చిల్లకూరు — గూడూరు తాలూకా

దాతల వివరములు:— బుచ్చిగుంట కావలి తాలూకా కరణం శ్రీ వి. వి. వలపరావు, వసమాలబేరి యిచ్చినవి: శ్రీ ఆనంతేపూడిగారు 29 శ్రీ వి. వి. దలపతిరావు గారు 58, శ్రీ కూనం సుందరరామిరెడ్డి (మునసబ్) 29, శ్రీ దేవరపల్లి వెంకారెడ్డి (ప్రెసిడెంటు)20, చిల్లరవివరములు 115, మొత్తం రు 251 లు.

కావలి:- శ్రీ పెండెల సుబ్బారావుగుప్త రు. 29, శ్రీ నూనె సుబ్రహ్మణ్యగుప్త 29, చిల్లర వివరములు 70.

పై దాతలందరికి జేజేలు.

వై. ఆదెమ్మ

అధ్యక్షురాలు.

In the Court of the Prl. Subordinate Judge ONGOLE

E. P. No. 45 of 1975

O S. No 133 of 1972

Between :

M/s. State Bank of India: Addanki Branch represented by its Agent.

Decree Holder —Plaintiff.

and

M s. Nunae Pullaiah & Son represented by its sole proprietor Sri Nunae Pullaiah —Defendent

The immovable property of the Judgement debtor described in the undermentioned schedule will be sold in public auction in the above Court premises after 10 a. m on 27—6—77 and the bidders who are willing may participate. F. H, 27—6—77

Schedule

1) Guntur District Registration (At present Prakasam District Registration) Addanki Sub-Registration Anamanemoor village. Patta No 1677, Survey Number 20 (Bhatuvruthi Inam Dry) Extent 27-1/4 cents together with terraced house bearing Door No I-72 super structures etc. etc. thereon within the following boundaries-

East: Land of Sama Venkata subbaiah. his son etc etc, (67½ Ft:)

South: Land of Nunae Narasimham (178 1/2 Ft.)

West: Land of Chebrolu Rangaih (62 3/4 Ft.)

North: House of Sama Venkata Subbaiah, his son etc etc (183 Feet) D.hr's value Rs 2800. Amin's Value Rs. 2800.

2) Prakasam District Registration- Addank Sub Registration-

Anamanamuru Village.

Patta No 40, Survey Number 212/3 Extent 13 Cents within the following boundaries:

East- Bazaar Boundry (32 1/2 Feet.)

South- Boundary of Sama Subbarayudu (174 Feet)

West- Bazaar Boundara (30 3/4 Feet)

North- Own house wall of defendent with a right to take ever water (178 1/2 Feet)

D. Hr's Value Rs. 200

Amin's Value Rs. 700

—B R. PRABHAKAR

Advocate for D. Hr

కనబడుటలేదు

టి. సి. సుబ్బరావు (బాబు) అను పాతికేళ్ల బ్రాహ్మణ యువకుడు 5-4-77 నుండి కనబడుటలేదు. ఆతడు ఫిట్సురోగి. నొసట చుట్టకాల్చిన మచ్చ కలదు. ఆతని తల్లి దిగులుపడి దుఃఖించుచున్నది. ఆతని ఆచూకి తెలిసినవారు

టి. సి. ఎ. రమణరావు

నెం. 20/378, మహాలక్ష్మి గుడివీధి, మూలాపేట - నెల్లూరు

అడ్రసుకు తెలుప ప్రార్థన

నిర్మాతలకు సదవకాశము

Phone : 1874

మేము అన్నిరకములైన భవననిర్మాణముల విషయమై సదుపాయములు కూర్చుటకు "భవన-నిర్మాత" లకు తోడ్పడగలమని హర్షించుచున్నాము.

వాస్తు శాస్త్రరీత్యా సలహాలు, అవసరాలు తీర్చుటకు శ్రీ వాస్తుప్రియ రామచంద్ర సంపూర్ణ సహకారములు తీసుకొనుచున్నాము.

వాస్తుకళకు అనువైన, అతిచక్కని "డిజైన్" లు, "ఎలివేషన్" లు ఒసగుటకు మాకు ఇరువది వత్సరముల సాంకేతిక అనుభవము కలదు.

నిర్మాణమునకు కావలసిన సిమెంటు, మొ॥ అన్నిసమస్యలపై మా తోడ్పాటు నిందును

Chief Consultant-

B. MALLIKARJUN, B. E., M. I. E, Amistructe.

RAVICHANDRA CONSULTANTS

15/43, Brindavanam - NELLORE

నేత్ర చికిత్సా శిబిరము

(Eye Camp)

రోటరీక్లబ్ గూడూరు

పై సంస్థవారి ఆధ్వర్యమున 12-5-77 నుండి గూడూరు జిల్లాపరిషత్ పాఠశాలయందు నేత్రచికిత్స శిబిరము (Eye Camp) జరుపబడును. కంటి జబ్బు గలవారందరు ఈ సదవకాశమును ఉపయోగించుకొనగోరుచున్నాము. రోగులకు వారితోటి సహాయకులకు భోజనవసతి ఏర్పాటుచేయబడును. చికిత్స చేయువారు 10-5-77 లోగా తనపేరు నమోదుచేసికొనవలెను.

వివరములకు :

డా॥ కె. సీతారామయ్య

(మున్సిపల్ డిస్పెన్సరీ గూడూరు) T.F: 567

సంప్రదించండి

భారత ప్రభుత్వము

డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్

ఇండియన్ స్పేస్ రిసర్చి ఆర్గనైజేషన్

షార్ సెంటరు

టెండరు నోటీసు

వ్యాపారములో అనుభవముగల వ్యక్తులనుండి నెల్లూరుజిల్లా శ్రీహరికోట పిన్ 524124 హౌసింగ్ కాలనీలలో ఈ క్రింది తెలిపిన షాపులు పెట్టి వ్యాపారము చేసుకొనుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

వ. నం	బాపతు	సంఖ్య
1)	ఫలసరకులు మరియు కేయాకు, కాఫికొడి, బియ్యం మొదలగు వాటిని విక్రయించుషాపులు	2
2)	కూరగాయలు షాపులు	2
3)	టైలరింగ్ షాపు	1
4)	ఫ్యాన్సీగూడ్సు షాపులు	2
5)	కూల్‌డ్రింక్సు షాపు	1

టెండరు ఫారాలు మరియు యితర నిబంధనలు పొందగోరువారు స్వంత చిరునామాగల 20 × 10 సెం. మీ. పై కవరుతో పాటు రు 5 లు ఇండియన్ పోస్టల్ ఆర్డరును అకౌంట్సు ఆఫీసరు షార్ సెంటరుగారి పేరతో శ్రీహరికోట రేంజి పోస్టాఫీసులో డ్రా చేసుకొనునట్లు ఈ క్రింది సంతకము చేసినవారికి పంపి పొందవచ్చును.

టెండరుఫారాలు 10-5-1977తేది వరకు జారీచేయబడును. భర్తీచేసిన టెండరు ఫారాలు 16-5-1977తేది సాయంత్రం 3-00 గంటలవరకు దాఖలు చేసుకొనవచ్చును.

ఆర్. గోపాలరత్నం

హెడ్, పరసనల్ మరియు జనరల్ అడ్మినిస్ట్రేషన్.

ఊరుతరిమేసింది

(4వ పేజీ కొరవ)

దొరకలేదు ఎక్కడో యుండాక ప్రాణాలతో బట్టుకొన్నాము. మా అయ్యోగారికి మీరే దేవుళ్ళు రక్షించాల డాక్టరమ్మా!" బహుశా ఆయన పక్కింటాయన అయ్యుంటాడు. సహాయం చేయాలనే కోరికతో పాటు తన సహాయాన్ని గుర్తించాలనే తహతహ సమపాళ్ళలో వున్నట్టుంది.

"సకాలంలో ఆమెకు వైద్యసహాయం దొరికుంటే పరిస్థితి యింత విషమించేది కాదు." రామనాథంగారికేసిచూస్తూ అంది లలిత. అతను మాట్లాడలేదు. జోడించిన చేతులు విడదీయలేదు. అయినా అతని కళ్ళలో అర్థింపు ఆమెకుబోధపడినట్టుంది.

"అధైర్యపడకండి. మేము చేయాల్సిందంతా చేస్తాము. అపైన భగవంతుడున్నాడు".

"మీ చేతుల్లో పెట్టాము" నోరు పెగల్చుకొన్నాడు రామనాథం.

"మీ వూర్లో పి. హెచ్. సి. వుందికదా, అక్కడ చూపలేకపోయారా?"

"హాస్పిటల్‌వుందండి. లేడీడాక్టర్ లాంగ్ లీవులో వున్నారు. ఇంకో డాక్టరుగారు ఈరోజో రేపో లీవుపెట్టి వెళ్ళిపోతారు."

నిర్లిప్తంగా చెపుతున్న అతనినుండి చూపులు విడదీసుకుంటూ ప్రక్కనవున్న డాక్టర్‌తో అంటూంది డాక్టర్ లలిత.

"ఇదో ఫ్యాషన్ అయిపోయింది. మనం డాక్టర్లమన్న బాధ్యత కర్తవ్యం ఎవ్వరిలో లేకుండా పోతూంది. ఎంతసేపటికి టౌన్లలో ప్రాక్టీసు చేయాలనే కానీ పల్లెటూర్లలో కావలసిన వైద్య సహాయాన్ని గురించి మర్చిపోతున్నారు. ప్రైవేటులో ప్రాక్టీసు చేయంగానే లీవు పెట్టేయడం అంతే! పేరుకి హాస్పిటల్ వుంటుంది డాక్టర్లు కనిపించరు."

ప్రక్కనవున్న డాక్టరు సన్నగా నవ్వింది. "నిన్ను పల్లెంకేస్తే వెళతావా?"

"తప్పకుండా ఎక్కడికేస్తే అక్కడికెళతాను. ఇలాంటివాళ్ళను హత్యచేస్తున్నది మన డాక్టర్లే" ఆవేశంగా చెపుతున్న డాక్టర్ లలిత మాటలకు రామనాథం ఉలిక్కిపడ్డాడు.

"అందుకెవరు బాధ్యులు? పల్లెల్లో డాక్టర్లు పనిచేయటానికి ఇష్టపడక పోవటానికి కారణమెవరు?"

పశ్చాత్తాపంతో రామనాథం కళ్ళు నిండిపోయినాయి. ఆ పశ్చాత్తాపం తాలూకా గతంలోకి మెల్లిగా జారుకున్నాడు....

* * *

"నాకే బుద్ధులు చెపుతుందా? నే కోరిన స్త్రీ నాకోరిక తీర్చకుండా తప్పించుకోవడమా? డాక్టరని ఎంత గర్వం?"

డాక్టరమ్మ అని ఆమె తన శీలాన్ని కాపాడుకోలేదు. కేవలం ఒక స్త్రీగా తన శీలాన్ని రక్షించుకోవాలనుకుంది. అది ఆ వూరి ప్రెసిడెంట్ దృష్టిలో దోషమైపోయింది.

మరోరోజు కూతురు అస్వస్థతమీద సాకు పెట్టి తనకోర్కె తీర్చుకోవాలనుకున్న ప్రెసిడెంట్ ఆమెకు కబురుపెట్టినా తనకి టైంలేదని కోపం రాలేదు. కానీ ఆదేరోజు మునసబు భార్యను చూడ్డానికి వెళ్ళినందుకు వెర్రి ఆవేశం వచ్చింది ప్రెసిడెంటుగారికి. ఆమె మీద కక్షకట్టాడు. ఆయన చేతిలోవున్న బలగానికి బుద్ధిలేదు. ఆయన తల ఎటు తిప్పమంటే అటు త్రిప్పతారు. కన్నో కూస్తో మేధ కలిగిన తనమాటకు ఏం చేయాడు? తనజీతం నెలనెల సక్రమంగా అందాలంటే ప్రెసిడెంటుమాట వినాలి మాట వినకపోతే వెనక ఉన్నంతలేని తమ అంగబలం కూడా చూడాలనే సత్యం తెలిసిన తనమూడా ఆయన అనమన్నది అనమన్నట్టే అన్నాడు?

ఓ తెల్లమబ్బు వర్షాన అపూరి ఒక్కో రదువుతున్న పేదవాళ్ళ తల్లికి ప్రాణం మీదికి ముంచుకొచ్చింది. రెండురోజులు యింట్లో కట పుర్తినిప్పడు వైపవేసే ప్రయత్నంలో గడిపి గర్భసంచి ఇక కట్టుకునే శక్తిలేక బిగిగ పూసుకుంటే నాడి అందని స్థితిలో ఆవూరి ఆసుపత్రికి తీసుకెళ్ళారు. ఆ సంగతి తెలిసిన ప్రెసిడెంటుగారు ఆ సదవకాశాన్ని వదులుకోదల్చుకోలేదు. రామనాథాన్ని పిలిపించి.

నీ "స్టూడెంటు" తల్లిచావు బ్రతుకుల్లో ఆసుపత్రిలో పడివుంటే నువ్వు ఇంట్లో కూర్చుంటావా? నీ కేమైనా మానవత్వం వుందా?" అని, తెల్లబోయి చూస్తున్న బీదరని అదేస్థితిలోవున్న పల్లెకలనుండి ప్రక్కకులాగి అరగంట పాఠాలుచెప్పాడు. అన్నిటికీ తలవూపి హాస్పిటల్ దిక్కుగా నడిచాడు తను. ఒకసారి పేషెంటువైపు చూడగానే అది చావుకు దగ్గరలోవుందని అర్థమైంది. వెంటనే ప్రెసిడెంటు ఆజ్ఞ ప్రకారం ఆమెభర్తను తనవిద్యార్థిని వెంటేసుకొని నాలుగు వీధులకూడలిలో నిలుచున్నాడు.

"ఒరే! డాక్టరమ్మకివ్వాల్సిన యాభై రూపాయలు నీచేతిలో లేవు. అలా అని నీ చేతుల్లో నీభార్యప్రాణం పోగొట్టుకు ఇష్టాంటవ్వాడు అడుక్కోడానికి సిగ్గుపడ కూడదు. నలుగుర్ని నాలుగుడబ్బులడుగు" వచ్చిపోయే జనాన్నంతా ప్రాధేయపడ్డాడు రంగడు.

"సామీ! నాభార్యకు కాన్పు కష్టమై పోనాది. డాకటమ్మకు యాభైరూపాయలు ముందువుచెల్లించుకోండే అపరేషన్ చేయనంది. అపరేషన్ చేయకపోతే నాయింటిది బతకదయ్యా! రక్షించండి బాబయ్యా!"

జాలిపడ్డవారంతా తలాకొంత ఇచ్చారు. వంటిమీద బొక్కాలేని రంగడిమాటలు కోటి విద్యలు కూటికొరకుగా తీసుకున్నవాళ్ళు అనుమానంగా తనవైపుచూశారు.

"నిజమే సార్! కాలం మరీ చెడిపోయింది. ప్రాణాలు పోయాల్సిన డాక్టర్లే డబ్బుకొరకు ప్రాణాలు తీయడానికి సిద్ధపడుతున్నారు."

"వీడు నా స్టూడెంట్ సార్. వాడిగోడు వినలేక సహాయంచేయాలంటే ఒకతలేని బతివంతులిని నాసంగతి తెలుసుగా, అందుకే వాడికి సహాయంగా యిక్కడ నిలుచున్నాను".

సహాయం చేసిన కొందరు అసహాయుడి బూడిదలోపోసిన పన్నీరు కాకూడదనే వుద్దేశంతో ఆసుపత్రికి బయలుదేరారు. లేడీ డాక్టరు సంగతి బయటపెట్టకుండా మర్యాదగానే అడిగారు.

పేషెంటుని తీసుకొచ్చి అరగంట అయింది. ఇక్కడో మంత్రసాని రెండు రోజులు హోరాహోరీగా పోరాడి యిక మామూలుగా కాన్పుకాదని మీహాస్పిటల్‌కు పంపించింది. మీరు అపరేషన్ చేసేయండి డాక్టర్."

మామూలుగా కాన్పుకాలేదు! సుఖ అపరేషన్‌చేసి బిడ్డను తియ్యాలనే విషయం మాత్రమే వాళ్ళకు తెలిసింది. గర్భసంచి పగిలిపోయి నాడి అందనిస్థితిలో ఆపరేషన్ మొదలెడితే కత్తి గాట్లు మొదలయి రక్తపుటేట్లో ఆ పేషెంటు పరలోకానికి సన్నాహమౌతుందనే విషయం వారికి తెలియదు.

"ఇప్పుడామె పరిస్థితి బాగలేదు. సెలైన్ పెట్టాము. రక్తంకోసం ప్రయత్నిస్తున్నాము. పరిస్థితి ఏకొద్దిమెరుగైనా ఆపరేషన్ మొదలెడతాను."

అమెచెప్పేది వాళ్ళు వినిపించుకోదల్చుకోలేదు. ఆమె చెప్పేప్రతి మాట వెనక అర్థాలు తీశారు. డబ్బు చేతిలో పడిన మరుక్షణం ఆమె ఆపరేషన్ చేస్తుందని ఆ కామెర్ల మెరళ్ళకు అర్థమైపోయింది. ఆమెకు వాళ్ళు గొడవపెట్టదల్చుకోలేదు ఆ డబ్బు తొందరగా పారేసి ఆపరేషన్ చేయించి తల్లిబిడ్డను రక్షించాలనేదే వాళ్ళ ఆశయంకూడా. కానీ ఆ డాక్టరు దురదృష్టం ఆమె ఆ డబ్బును నిరాకరించే అవకాశం రాకముందే ఆ పేషంటు చనిపోయింది. ప్రజలు రెచ్చిపోయారు. కనీసపు మర్యాద నతిక్రమించి మాటల రాళ్ళను రువ్వారు. 'న్యూస్‌పేపరు' కెక్కించారు. కొందరు సోమరిపోతులు కథలల్లి పొద్దుపుచ్చుకున్నారు. ప్రెసిడెంటుగారుమాత్రం ఆమె దగ్గరకొచ్చి "అయ్యోపాపం!" అన్నారు. "నా సహాయం అడక్కపోయావా?" అన్నారు. 'ప్రజలు మూర్ఖులు' అన్నారు. ఆ మూర్ఖ ప్రజలని పాలించే ప్రెసిడెంటు గారిని అర్థంచేసుకున్న డాక్టరమ్మ 'లాంగ్ లీవ్' పెట్టి వెళ్ళిపోయింది.

* * *

నన్ను పోనివ్వండి. ఒక్క చెంబు నీళ్ళు దిగితే ఇవ్వరే? మీరు మనుషులా? అయ్యో ఎవరది? నా కాళ్ళనొక్కేస్తున్నారు బాబోయ్. చక్క పాడి అంటిపెట్టుంది. ఒక్కబక్కెట్టు పట్టుకోనీండమ్మా! చంటోడికి కళ్ళల్లో వస్తోంది. కళ్ళు మూసుకో నాయనా! ఎవరది? నన్ను సూదుల్తో గుచ్చేస్తున్నారు. తల ఎండిపోతోంది. ఒక్క చెంబు. చెంబు, చెంబు....

లేబర్ రూంలోనుండి అరుపులు, కోపం విసుగు, ఏడుపు మిళితమైన జాగ్రదావస్థలోని అరుపులు మార్ఫియామత్తును అధిగమించిన కేకలు రక్తప్రసారం సరిగా అందని మెదడుచేసే అస్తవ్యస్తపు ఆక్రందనలు.

"ఒరేయ్! ఎవర్రామీరు దయ్యాలా! గాడిద కొడుకులు నన్ను చంపేస్తున్నారు బాబోయ్! నా మొగుడేడి? వాడే. వాడే నన్ను చంపేది." అందాల్సిన ఆహారం అందక, వివేకమూ, సంస్కారమూ కోల్పోయిన నరాలు పలికే ఆదిమ ప్రవృత్తి.

"ఉట్టిమీద ఊరగాయుంది. ఒక్క ముక్క పెట్టమ్మాతల్లి. అన్నంతిని నాలుగు రోజులయింది. నిన్నుకొట్టనుగాని నాన్నకు తెలీకుండా ఒక్క ముక్క తెచ్చిపెట్టు బుజ్జమ్మా"

ఎక్కడో మూలదాగున్న మనసులోని కోరిక బలహీనమైన నరాలద్వారా బయటకు పొంగుకొంది.

లేబర్‌రూం బయట బిక్కు బిక్కుమని నిలబడ్డ పదిహేనేళ్ళ బుజ్జమ్మ కావురుమంది.

భార్య అరుపులకు, కూతురి రోదనకు చైతన్యం తెచ్చుకున్న రామనాథం గబగబా డాక్టర్ కేసి నడిచి ఏదోఅడగబోయి ఆగి, ఒకసారి నన్నుచూడనిస్తారా? అని బేలగా అడిగాడు.

మూర్తీభవించిన దైన్యరాసిలావున్న రామనాథాన్ని క్షణంచూసి తలూపింది లలిత.

"వెళ్ళండి. చెప్పులు తీసేసి వెళ్ళిచూడండి."

"చంటోడు నిద్రపోతున్నాడు. వాడు లేచేసరికి పాలు కాగబెట్టాల నన్ను లేవనీండమ్మా ఇప్పుడేవస్తాను. వదలమంటూంటే...ఓయమ్మో! నా కాలిమీద బనపబస్తా దొర్లించారు. అయ్యో బాబోయ్ గుచ్చేస్తున్నారు." చెప్పుపూస చేస్తున్న ఆక్రందనతో మార్ఫియా మత్తులో సొమ్మసిల్లి పడిపోయింది. తలొంచుకొని నిస్సహాయంగా బయటకు వచ్చేశాడు రామనాథం.

ఈమె యమయాతనకు కారణమెవరు? ఊర్లో లేని డాక్టరమ్మా? డాక్టరమ్మను తరిమేసిన ఊరా? కారిక్కని ప్రెసిడెంటా? ఎవ్వరూకాదు. తనే తనే. తనమూర్ఖత్వమే. ధనవంతుల బలానికి తలొగ్గి ప్రాణాలుపోసే డాక్టరమ్మమీద అభాండాలువేసి తరిమిన తన అకలి...

"పైన ఎగపూపిరి పీలుస్తోంది. నాకు భయంగావుందన్నా! ఇంకెక్కడైనా ప్రయివేటు ఆస్పత్రిలో చూపిద్దాం".

చెల్లెలిమాట రామనాథానికి అర్థం కాలేదు. వెర్రిచూపులు చూస్తున్న అన్నను వదిలేసి డాక్టరు లలితదగ్గరకువచ్చి ఇందు మిందు కాళ్ళుపట్టుకొని-

"మీకెంతయినా దక్షిణ ఇచ్చుకుంటాము. మీరు ప్రయివేటుగాచూడండి డాక్టరమ్మా" అంది. ప్రసన్నంగావున్న డాక్టరు లలిత ముఖంలో కోపముడిపడింది. కళ్ళు ఎర్రబడ్డాయి. కోపంతో కాళ్ళు వెనక్కు లాక్కొని ఏదో అనబోయిన ఆమె వెంటనే సంబాళించుకొంటూ నిదానంగా అంది-

"మీరు మీబాధలో, వ్యధలో, ఆత్రతలో ఏదో పిచ్చిగా మాట్లాడుతున్నారు. ప్రాణాల్ని డబ్బుతో కొనవచ్చని డాక్టర్లందరూ అంత మానవత్వంలేనివాళ్ళు కాదు. మీరు దక్షిణ ఇవ్వనందువల్ల మీకు జరిగిన లోపమేమిటివ్వాళ? మీరు ఏ కండిషన్లో ఆమెను పేషంటును తీసుకొచ్చారో మీకర్థమౌతుందా? మేము చేయగలిగిందంతా చేస్తాము. ఆ తరువాత మేము దేవుళ్ళను కాముకదా!"

"ఇట్టాంటప్పుడు డబ్బును చూసుకుంటే ఎట్టాకల్లీ తల తాకట్టు పెట్టైనా ..."

ఆమెమాట పూర్తికాకుండానే విసుగ్గా లేచింది డాక్టరు లలిత.

"అసలు...మీరు, మీరే డాక్టర్లను చెడిపేది. వాళ్ళకెదురుగా డబ్బు పెట్టి వాళ్ళను పతనంలోకితోసేది. మీ డబ్బుతో డాక్టర్లను, ప్రాణాలను కొనగలమని అపోహపడకండి. ముందు వెళ్ళిపోండి మీరు." చైతన్యంతెచ్చుకొన్న రామనాథం చెల్లెల్ని యివతలకు లాక్కొచ్చాడు.

"క్షమించండి వాళ్ళకు తెలీదు."

"పర్వాలేదు. ఆమె బ్రతికితే మాకు కలిగేఆనందం మీ కర్థంకాదు." కృతజ్ఞతగా చేతులు జోడించి భార్యను మార్చిన బెడ్‌దగ్గరకొచ్చి ఆమెదగ్గరే కూర్చున్నాడు.

"అదివాళ్ళ దోషంకూడాకాదు లలితా. అలాంటివాళ్ళు వుండబట్టే వాళ్ళు ఆ అపోహలో వున్నారు." ప్రక్క డాక్టరు మాటలు లీలగా వినిపిస్తున్నాయి రామనాథానికి.

"ఇలాంటి స్థితిలోవున్న పేషంట్ను దగ్గరకూడా ఆశించే డాక్టర్లు వుంటే ఆ దయ్యం. నేనొప్పుకుంటాను. కానీ ఆ డబ్బు అందందే మృత్యుముఖంలోకి అడుగెట్టబోతున్న ఇలాంటి రోగులకు సకాలంలో చేతిలోవున్న వైద్యసహాయం ఇవ్వనంత దానవత్వంలో వుంటారని నేననుకోను"

"ఆ విషయం వాళ్ళకెలా తెలుస్తుంది? వాళ్ళ ఆతృత వాళ్ళది. ఒకరోజు నా అనుభవం చెపితే నమ్మవు బహుశా. ఒక రోజు ఒపిలో ఒకతల్లి తన బిడ్డను నా పక్కనున్న కుర్చీలో కూర్చోపెట్టి నా బల్ల మీద పాతిక రూపాయలుంచి మీరు స్పెషల్‌గా చూడాలని ప్రాధేయపడింది. ఇలాంటివి అలవాటైన నేను "అలాగే చూస్తాను. ఈ ధర్మాసుపత్రి ఓపి. నీ డబ్బునీవు తీసికెళ్ళు." అని డబ్బు యిచ్చేను అంతే లలితా మరోనిమిషం కూడా తన బిడ్డను, ఆమెకోగాన్ని నా ఆధీనంలో వుంచడానికి యిష్టపడలేదు ఆమె."

"కాదు సుగుణా...వీళ్ళు ఒకరకంగా మనల్ని ప్రలోభంలోకి నెట్టున్నారంపిస్తుంది." డాక్టరు సుగుణ నవ్వేస్తూ వూరుకుంది. ఇంతా వింటున్న రామనాథం నిట్టూర్చాడు. రామనాథం భార్య వగరగా కళ్ళుమూసుకుంది. శ్వాస బరువుగా తీసికొంటోంది. పడిపోయిన రక్తపోటు కాస్త పుంజుకొన్నట్టుంది. మొహంలో ఆహారం లభించింది. అరుపులు ఆపేసింది. రామనాథం భార్యమూసుకున్న కనురెప్పలకేసి చూస్తున్నాడు.

ఇరవై సంవత్సరాల తన భాగస్వామి, 'అవును' అనడమేగాని 'కాద'నడం తెలియని తన భార్య అనాడు తను చేసిన పనిని గర్హించింది. ఇది మనకు తగదు ఆ డాక్టరమ్మ శాపం పూరికేపోదు అని బతిమలాడుకుంది. తనువినలేదు. కాని తన పాపిష్టి కడుపులు! తనకు రాబోయే శిక్ష వాళ్ళమీద కేవలం ఆధారపడ్డ ఆ కలి తనని విధేయుర్ని చేసింది. "భగవంతుడు చాలాతెలివిగలవాడు. నా దోషానికి నా ప్రాణాన్నికాక నా ప్రియురాలి ప్రాణాన్ని కోరుకున్నాడు"

"నిన్నునేను హత్యచేస్తున్నాను శారదమ్మా" అతని కళ్ళల్లో సన్నటి నీటిపొర.

సర్వశూన్యాన్ని ఆక్రమించిన ప్రాణవాయువును అందుకోలేని దుర్బల వూపిరితిత్తులు పడే శ్రమ, ఆ మనిషిలో ప్రతి అణువు బ్రతుకుకొరకు చేసే పోరాటం, అతనికేదో బోధపడినట్టయి ఉలిక్కిపడి డాక్టర్ల దగ్గరకు పరుగెత్తాడు.

* * *

ఒకచేతికి ముడుకలిపిన సెలైన్, ఒక చేతికి రక్తం చుక్కలుగా మారి టపటపమని రాలి ఆమె శరీరంలోకి ప్రవహిస్తూనే వున్నాయి. గొట్టాలద్వారా ప్రాణవాయువు ఆమె ఊపిరితిత్తులలోకి సరఫరా చేయబడుతూనే వుంది. రక్తస్రావం ఆపేనిమిత్తం, రక్తపోటుపెంచే నిమిత్తం ఇంజక్షన్లు శరీరంలో రంధ్రంమీద రంధ్రం ఏర్పరుస్తూనే వున్నాయి. కానీ విపరీతమైన రక్తస్రావం వలన చైతన్యాన్ని కోల్పోయిన అవసరావయవాలు తిరిగి కోలుకోలేదు. శ్వాస తీసుకోవడానికి యాతనపడుతోన్న ఊపిరితిత్తులు శాశ్వత విశ్రాంతి తీసుకున్నాయి. -"సారీ ఆమె చనిపోయారు" రామనాథం ఉలిక్కిపడలేదు. బాధపడలేదు. కేవలం పశ్చాత్తాపపడ్డాడు. లేడీ డాక్టరు దయగా చూసింది. "ఒకడాక్టరు మీ వూరిలో వుండుంటే ఆమె బ్రతికుండేది, ప్రభుత్వానికి అప్లికేషన్ పెట్టుకోండి."

అచేతనంగా నిల్చున్న పేదర్ విరక్తిగా నవ్వాడు. "లేదు డాక్టర్! మా వూరు డాక్టర్లను తరిమికొడుతుంది. అధికారం దుర్వినియోగం అవుతున్నంతకాలం, పదవులు వ్యక్తి స్వార్థంకొరకు మాత్రమే అయినంతకాలం మా దౌర్భాగ్యం ఇలా సాగిపోవాల్సిందే. మా బ్రతుకులిలా తెల్లవారాల్సిందే. మా మూర్ఖత్వానికి అమాయకత్వానికి జరిగిన శాస్తిఇది డాక్టర్! మా పల్లెలకిది శాపం." అని చెప్పాలనుకున్న రామనాథం నోరు మూగవోయింది. అతని కళ్ళు ఎండిపోయాయి. చేతులు మటుకు కృతజ్ఞతాసూచకంగా అసంకల్పితంగా ముకుళించబడ్డాయి.

దయగా చూస్తున్న డాక్టరుదగ్గర సెలవు తీసుకొని తనతో ఇరవైసంవత్సరాలు కష్టసుఖాలు పంచుకొన్న ధర్మపత్ని మృతదేహాన్ని దహనసంస్కారాలకు డబ్బులేక హాస్పిటలుకు మున్సిపాలిటీకి అప్పచెప్పి తిరుగుముఖంపట్టిన రామనాథాన్ని పలకరించడానికి ఆవూరి ప్రెసిడెంటు ఎదురు రాలేదు. నిన్నరాత్రి కూతురికి ఈరోజు స్వాగతం చెప్పడానికి ఆయన స్టేషన్‌లో వున్నారు!

*

సినిమాహాళ్ళ 'వారాలపద్ధతి' వల్ల నిర్మాతలు బాగా నష్టపోతున్నారు!

తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ వారు ఈ వారం సమావేశమై నిర్మాణ విషయాలను గురించి, థియేటర్ల సమస్యను గురించి చర్చించి ఒక ముఖ్యమైన నిర్ణయానికి వచ్చారు.

నిర్మాతల సమస్యలు చాలాకాలంగా అపరిష్కృతంగానే వున్నా. కొత్తగా వారికొక సమస్య ఎదురైంది. అది థియేటర్ల వారు 'వారపు అద్దె' పద్ధతిని ప్రవేశపెట్టడం. దీన్నే 'ఫిక్స్డ్ రెంటల్' అంటారు. అంటే డిస్ట్రిబ్యూటర్, నిర్మాత థియేటరుకు 'వారానికి యింత' అని చెల్లించి చిత్రాన్ని ఆడించుకోవాలి. దీనివల్ల థియేటరు వారికి లాభమే గాని నష్టంలేదు. తాను అద్దెకిచ్చేసి సుఖంగా హాయిగా కూర్చుంటారు. పోస్టర్లు అంటించవలసిన అవసరం కూడా వుండదు.

ఇన్నాళ్ళూ పోస్టర్ల ఖర్చు, థియేటరు దగ్గర లైటింగ్ మొదలైనవాటి ఖర్చును ప్రదర్శనశాలల యజమానులు భరించేవారు. పర్సంటేజ్ బేసిస్ వున్నన్నాళ్ళూ యిది అమల్లోవుంది. కాని ఫిక్స్డ్ రెంటల్ పద్ధతి వచ్చిన తర్వాత ఈ ఖర్చుకూడా నిర్మాత నెత్తిన పడింది.

అసలే నిర్మాత ప్రభుత్వ పన్నుల భారంతో క్రుంగిపోయి, చిత్రాలకు కలెక్షన్లు లేక అనేక కష్టాలను ఎదుర్కొంటూంటే, యిప్పుడు థియేటర్లవారి దగ్గర్నుంచి ఈ క్రొత్త సమస్య వచ్చింది.

థియేటర్లవారితో ఈ సమస్యను గురించి సంవత్సరంనుంచీ సంప్రతింపులు జరుపుతూనే వున్నారు. వారి కష్టనష్టాలను కూడా అవగాహన చేసుకొని పర్సంటేజ్ పెంచారు. అయినా థియేటరువారు ఇప్పుడు రెంటల్ పద్ధతిని విరమించలేదు.

ఈ విషయమై కౌన్సిల్ అధ్యక్షుడు డి. వి. ఎస్. రాజు, విశ్వేశ్వరరావు హైదరాబాదు వెళ్ళి సమాచారమంత్రి రంగారెడ్డితో సంప్రతించారు. వారి సమక్షంలోనే నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబిటర్ల సమావేశమై ఒకనిర్ణయానికి ప్రయత్నం చేస్తున్నారు.

ఈ కృషి ఫలించకపోతే జూలై 15నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ఏ థియేటర్లలోను తమ కొత్తచిత్రాలనుగాని, పాత చిత్రాలనుగాని ప్రదర్శించకూడదని నిర్ణయించుకున్నారు.

ఇది దాదాపు థియేటర్‌వారికి అల్టిమేటమ్ వంటిది. నిర్మాతలుకూడా, నిర్మాణంలోవున్న తమ చిత్రాలను ఆ తేదీలోగానే విడుదలచేస్తూ ప్లాన్ చేసుకోవాలని కౌన్సిల్‌వారి అభిప్రాయం.

థియేటరువారిపని అన్ని విధాలా క్షేమంగా వుంది. డిస్ట్రిబ్యూటరుకు ఈ వ్యాపారంలో నష్టంలేదు. అన్నివిధాలా నష్టపోతున్నది నిర్మాత! ఆ నిర్మాత లేకపోతే పరిశ్రమ ఉండదు గాబట్టి మూడు వర్గాలవారూ త్రైపాక్షిక సమావేశంలో పాల్గొని ఈ సమస్యకు ఒక పరిష్కారాన్ని చూడటం అందరికీ శ్రేయస్కరం!

మా మద్రాసు సినీవిలేఖరి
'శారద'

తెలుగులో సినిమాస్కోప్

తెలుగులో రంగుల్లో ఇంతకు ముందు 'కురుక్షేత్రం' సినిమాస్కోప్‌లో తీశారు. ఇప్పుడు 'అడవిరాముడు' చిత్రం కూడా రంగుల్లో సినిమాస్కోప్‌లోనే తీశారు.

అయితే సినిమాస్కోప్‌లో ప్రారంభించబడిన తొలి తెలుపు నలుపు తెలుగు చిత్రం జయభేరి ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి 'దేవతల్లారా దీవించండి'. రంగనాథ్, మురళీమోహన్, హరిబాబు, ఎం. రంగారావు, గిరిబాబు, ప్రభ మొదలైనవారు నటిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడు కొమ్మినేని శేషగిరిరావు. ఈయనకు దర్శకుడుగా యిదే తొలి అనుభవం. ఇంతవరకూ తెలుగు చిత్రాల్లో నటుడుగానే జీవితం సాగిస్తున్న వ్యక్తి.

శారదా స్టూడియోలో షూటింగ్ నిర్విరామంగా జరుగుతూంది.

—కొరవ 10 వ పేజీలో

సోనార్ కెల్లా:

సత్యజిత్ రే ధోరణిలో ఈమార్పు ఎందుకు వచ్చింది?

"గోరా"

సత్యజిత్‌రే చిత్రాలన్నిటికంటే ఎంతో భిన్నమయింది బాలలస్థాయిలో చెప్పుకోదగిన బహుమతి అంటూ పొందలేకపోయింది 'సోనార్ కెల్లా'. ఈ బెంగాలీ చిత్రాన్ని నెల్లూరు ప్రొఫిల్మ్‌యు 17 తేది సభ్యులకు ప్రదర్శించారు.

'సోనార్ కెల్లా' విడుదలై మూడునాలుగేళ్ళయిందనుకొంటాను. అంత పాత చిత్రాన్నిప్పుడు సమీక్షించుకోనవసరం లేదు; కాని యిది సత్యజిత్‌రే ధోరణిలో కొన్ని మౌలికమైన మార్పులను కనబరుస్తుంది గనుక, కాస్తకొత్తదారిలో సాగిన చిత్రం గనుకా, చెప్పుకోవలసి ఉంది.

సోనార్ కెల్లా అంటే బంగారుకోట. ఇది ఫక్తు డిటెక్టివ్‌కథ. ముకుల్ అనే చిత్రమైన పిల్లవాడి చుట్టూ తిరిగేకథ. వాడు నెమళ్ళు, ఒంటెలు, కోటల బొమ్మలు గీస్తాడు; వాటిని గురించి మాట్లాడుతుంటాడు. అదివాడి పూర్వజన్మ వృత్తాంతమని, వాడు చెప్పే బంగారు కోట రాజస్థాన్‌లో వుండవచ్చునని మానసిక తత్వవేత్త డాక్టరు హాజ్రా చెప్తాడు. హజ్రా, ముకుల్ రాజస్థాన్ బయలుదేరతారు. ఈలోగా ఈ వృత్తాంతం పత్రికల్లో వస్తుంది. ఇద్దరు మోసగాళ్ళు అది చూసి, ముకుల్‌ను వెంటిస్తారు. కథకు ముకుల్‌ను హజ్రా నుంచి వేరుచేసి బంగారు కోటకోసం వెతుకుతారు. ఇంతలో ఫెలూ అనే ప్రయివేటు డిటెక్టివ్ రంగంలో ప్రవేశిస్తాడు. అందరూ జోధ్‌పూర్‌లో కలుసుకొంటారు. మోసగాళ్ళలో ఒకడు హజ్రాగా నటిస్తాడు.

అందరూ కలిసి కోటవెతికి కోటకు తిరుగుతారు. కథకు మోసగాళ్ళు ఫెలూను తప్పించేసి, ముకుల్‌ను తీసుకెళ్తారు. ఫెలూ మోసం తెలుసుకొని, వాళ్ళను వెంటబడించి కథను సుఖాంతం చేస్తాడు. బంగారుకోట అనేది లేదని, అది తాత ఆ పిల్లవాడి ఊహాలోకం మాత్రమేనని తేటతెల్లమవుతుంది.

డిటెక్టివ్ చిత్రాలు నిర్మించడంలో కూడా సత్యజిత్‌రే ఎవరికీ తీసిపోని ప్రతిభావంతుడని నిరూపించే చిత్రంయిది. డిటెక్టివ్ చిత్రాలు ప్రేక్షకుల్లో ఉత్కంఠను కల్గించాలి. కానీ సాధారణంగా అవి భయాన్ని కల్గిస్తుంటాయి. హిచ్‌కాక్ చిత్రాల్లోకూడా ఈ ధోరణి కన్పిస్తుంది. కథలోలేని సస్పెన్స్‌ను కెమెరా ద్వారా సాధిస్తాడు హిచ్‌కాక్. 'సోనార్ కెల్లా' ఆ తరహా డిటెక్టివ్ చిత్రంకాదు. డిటెక్టివ్ చిత్రం అంటే ఇట్లా ఉండాలి—అని ఒక [illegible] చిత్రం యిది.

ఐతే, సత్యజిత్‌రే ఏమిటి, డిటెక్టివ్ చిత్రం నిర్మించడం ఏమిటి?—అని ఆయన అభిమానులు, ఆరాధకులు విమర్శించే అవకాశం కల్పించింది ఈ చిత్రం. సత్యజిత్‌రేలో ప్రధానంగా కన్పించేది మానసిక తత్వవిశ్లేషణ. కానీ, సామాజిక స్పృహకు కానీ ఈ చిత్రంలో తావులేదు. మరి సత్యజిత్‌రేలో ఈ మార్పు ఎందుకు వచ్చింది? తాను నిర్మించిన చిత్రాలవల్ల తన దర్శకత్వ ధోరణిపట్ల తనకే ఒకానొకదశలో విసుగుకల్గి, కేవలం మార్పు కోసమే ఈ చిత్రాన్ని తీశాడనుకోవాలా? లేక తనస్థాయికి ఎదగలేకపోయిన సాధారణ ప్రేక్షకుడిమీద సానుభూతితో అతని స్థాయికి దిగినాడనుకోవాలా? ఎట్లా అనుకొన్నా ఇది సత్యజిత్‌రే మార్గంకాదు.

—కొరవ 10 వ పేజీ—

ప్రశ్నోత్తరావళి

జి. పద్మ — కరటంపాడు

'షోలే' లో 'ఏ దోస్త్ కీ' అనేపాట అమితాబ్ సొంతంగా పాడాడా?

★ అమితాబ్ పాడలేదు.

పి. వేణుగోపాలరెడ్డి — పెదపుత్తేడు

'అడవిరాముడు' కథ లోగడ హిందీలో వచ్చిన 'మా' ఆధారమా?

★ దేనికీ ఆధారంకాదు. స్వంతంగా తయారు చేసుకున్న కథ.

పి. అనుమల్లాఖాన్ — ఆత్మకూరు

సంగీత దర్శకుడు సత్యంపై మీ అభిప్రాయం.

★ శాస్త్రీయ సంగీతం జ్ఞానంతోసహా వాయిద్యాలు వాయించటంలోకూడా ప్రతిభావంతుడు.

కె. వి. రమణారావు — బి. చెర్లోపల్లి

నేను రచయిత కావాలనుకొంటున్నాను మార్గం?

★ ముందుగా నవలలు, మంచి గ్రంథాలు చదవండి.

ఎ. సుబ్బారావు — నెల్లూరు

ఒక చిత్ర నిర్మాణానికిగానీ, విజయానికిగానీ నటులు, దర్శకుడు ఎంత ముఖ్యులో నేపథ్యగాయకులు, కెమెరామెన్, కళాదర్శకులు కూడా అంతటి ముఖ్యులేకదా? మరి నంది అవార్డులు నటులు దర్శకులకు మాత్రమే యిస్తున్నారు కానీ, ఇతరులకెందుకివ్వడంలేదు? కనీసం జనతాప్రభుత్వమైనా ఈమార్పు తెస్తుందా?

★ మార్పులు జరగబోతున్నాయి. ఛాయాగ్రాహకుడికి నేషనల్ అవార్డ్ యిస్తూనే వున్నారు. నేపథ్యగాయకులకూ యిస్తున్నారు.

షేక్ మౌలాలీ — అల్లూరు

'భలేదొంగలు' నిర్మాత పి బాబ్జీ అడ్రసు?

★ ఆఫీసు అడ్రసు-గిరి రోడ్, మద్రాసు-17.

వి. వేణుగోపాల్ — నెల్లూరు

మద్రాసు ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ప్రభావం తెలుగుసినిమా పరిశ్రమమీద ఏమైనావుందా?

★ అంతగా ఉన్నదనటానికి వీల్లేదు.

'షోలే'ను కృష్ణ తెలుగులో నిర్మిస్తున్నాడా?

★ పూర్తిగా అసత్యం.

ఇన్స్పిరేషన్ లేనిదే కవిత్వం రాదంటారుకదా? సినిమా కవులుమాత్రం నాలుగుగోడలమధ్య కూర్చొని ఎట్లా పాటలు రాయగల్గుతున్నారు?

★ సినిమాకవిత్వం 'అర్జంటు కవిత్వం'. ఎక్కడ కూర్చునైనా రాయాలి!

పి.వి.ఆర్. రెడ్డి — కలిచేడు

నటనలో నాటకానికి సినిమాకు తేడా ఏమిటి?

★ నాటకంలోని నటన, థియేటర్లో చివరనకూర్చునే ప్రేక్షకుడికికూడా తెలిసేట్టుండాలి. సినిమాలో అట్లా అవసరంలేదు ఆ పని కెమెరా చేస్తుంది.

ఇ. దయాకరరెడ్డి — బుచ్చి

నాగేశ్వరరావు తొలిచిత్రం 'ధర్మపత్ని' అని ఒకపత్రిక, 'సీతారామజననం' అని మరొక పత్రిక రాసింది. ఏదినిజం?

★ 'ధర్మపత్ని'లో ఒక చిన్నవేషం వేశాడు. అంతే. ఫీచర్‌రోల్ వేసిన తొలి చిత్రం 'సీతారామజననం'. ★

ప్రశ్నోత్తరావళి

పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

'శారద'
9A/2 దొరసామిగ్రామణి వీధి
మద్రాసు 26

ఖాళీస్థలం విక్రయం

నెల్లూరు దర్గామిట్ట బాలాజీమోటార్సు వర్క్సు ఎదురుగా జి.ఎస్.టి. రోడ్డు నానుకొనివున్న ఖాళీస్థలం షుమారు 500 అంకణములు. సినిమాహాళ్ళు, లాడ్జింగు వగైరాలకు ఉపయోగకరమైనది. విక్రయమునకు సిద్ధముగా వున్నది. కావలయువారు యీ క్రింది వారితో సంప్రదించవలసినది.

కె వి. సుబ్బారెడ్డి
ఫోన్ : 664

వి. దశరథరామయ్య
ఫోన్ : 978

తెనాలి సబ్ కోర్టులో
T. D. M. C, Os. 826/73

E. P: 116/76

యర్రంశెట్టి సామ్రాజ్యమ్మ మైనర్ గార్డియన్ తల్లి ఎన్. ఎఫ్. కళ్యాణపు రామమ్మ -డి. హో.

and

యర్రంశెట్టి సామ్రాజ్యమ్మ -జె డి.

షెడ్యూలు దాఖలా 1 వ డాక్ట ఆస్తిని పై కోర్టులో తే 20-6-77 ది పుదయము 11 గంటలకు పై డెంకు మనోవృత్తి డిక్రీ బాకీ వసూలు నిమిత్తం బహిరంగముగా వేలం వేయబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

—షెడ్యూలు—

గుంటూరు డి. తెనాలి సబ్ డి. యలాక తెనాలి తాలూకా మోదుకూరు గ్రామం తాలూకు—

1) డి. నెం 454/1 లో య 1-28 ట్లు మింజుమలె య 0-36 సెంట్లు మాగాణి భూమికి హద్దులు— [తూ] కొల్లి పి రెడ్డి [ద] శివకోటి నారాయణ భూమి [ప] గుండ్రెడ్డి సుబ్బారెడ్డిగారి భూమి [ఉ] తమ్మారెడ్డి చెన్నారెడ్డి

డి. హో. వ్యాల్యూ : రు 850
అమీనా వ్యాల్యూ : రు 3000

2) డిటో డిటో డిటో గ్రామం తాలూకు డి. నెం 467/2 లో య 0-28 ట్లు మింజుమలె య 0-25 ట్లుకు హద్దులు— [తూ] కొల్లి శేషిరెడ్డి [ద] శివకోటేశ్వరరావు [ప] కొల్లి వీరారెడ్డి [ఉ] తమ్మారెడ్డి చెన్నారెడ్డి.

డి. హో. వ్యాల్యూ : రు 200
అమీనా వ్యాల్యూ : రు 2000

3) డిటో. డిటో వేటపాలెం గ్రామము తాలూకు యస్. నెం. 339ఎ/2 య 0-60 సెంట్లలో య 0-10 ట్లుకు హద్దులు [తూ] మున్నంగి సుబ్బారెడ్డి [ద] కొల్లి సుబ్బారెడ్డి [ప] కొల్లి సుబ్బారెడ్డి [ఉ] అన్నపరెడ్డి వీరారెడ్డి.

డి. హో. వ్యాల్యూ : రు 250
అమీనా వ్యాల్యూ : రు 1400

4) డిటో డిటో డిటో మోదుకూరు గ్రామం డి. నెం 259/సి 6 య 0-56 ట్లు మింజుమలె య 0-10 సెంట్లకు హద్దులు— [తూ] బజారు [ద] శివకోటి నారాయణ [ప] యర్రంశెట్టి సూర్యనారాయణ [ఉ] మున్నంగి శేషిరెడ్డి. పై నాలుగు హద్దుల మధ్యగల యిండ్లకు [illegible] పూరింట్లు వగైరాలు, ఖాళీస్థలంతో జె. డి. కు గల 1/6 వ భాగం పాత్తు.

డి. హో. వ్యాల్యూ . రు 100
అమీనా వ్యాల్యూ : 2000.

షరా: ఇ. సి. ప్రకారం అన్యాక్రాంతములు లేవు.

సేల్ : 20-6-1977

—పండా కోటేశ్వరరావు
డి. హో. త. అడ్వకేటు.

ది గూడూరు కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ లిమిటెడ్ No. V 686

వేలము నోటీసు

వెల్లూరు జిల్లా, గూడూరు తాలూకా, గూడూరు టౌన్‌లోని ఈ దిగువ కనుపరచిన కావుగస్తులు, ది గూడూరు కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీవారికి ఆదుమానమును వుంచి వారి యీ దిగువ కనుపరచిన స్థిరాస్తులను గూడూరు బిల్డింగు సొసైటివారికి యివ్వవలసిన బాకీ శీర్షనామ గడిత్తము, గూడూరు పట్టణములో, గూడూరు కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగు సొసైటీ ఆఫీసు ఆవరణములో క్రింద కమతరచిన తేదీలో సేల్ ఆఫీసరు మరియు కో ఆపరేటివ్ సబ్‌రిజిస్ట్రారు (హౌసింగు) నెల్లూరు– వారిచే బహిరంగముగా వేలము వేయబడును. పాట పాడతలచు గూడూరు బిల్డింగు సొసైటీ సెక్రటరీ వద్దనుండిగాని సేల్ ఆఫీసరువారిగాని అడిగి తెలుసుకొనవచ్చును. కాన పాడదలచుకొన్నవారు వేలములో పాల్గొనవచ్చును.

——వేలము చేయబడు ఇండ్ల వివరములు——

వరుస నంబరు	ఇ. పి. నెం.	బాకీదారుని పేరు బాకీ మొత్తం	వేలము తేది	షెడ్యూలు
1)	6/76-77	శ్రీమతి చెన్నారెడ్డి రమణమ్మ తే 31-3-77 ది వరకు మొత్తం రూ. 18 922-06	2-5-77	All that piece or parcel of land and the House constructed in the Tyagaraya Street in Gudur East in the Registration sub district of Gudur in the Registration district of Nellore, Ward No. 9 in Gudur Municipality and bounded on the North: By partly vacant site of Smt Akula Sitaramanamma and partly site of Sri Chennareddy Ramana Reddy on the East by compound wall of Sri Nagireddy Seetharami Reddy. South by wall of Mummidi Pullaiah pathway and on the west by site of Sri Chesetty Ramachandra Rao and partly vacant site of Akula Seetharamamma and containing by measurment of 48 Ankanams.
2)	13/72-73	శ్రీమతి పాలెపు రుక్మిణమ్మ తే 31-3-77 ది వరకు మొత్తం రూ. 10,159-06	2-5-77	All that piece or parcel of land and the House constructed in plot No, B-2 in Nehuru Nagar colony in Gudur East in the Registration sub district of Gudur in Registration district of Nellore ward No. 5 (old) and 11 (New) in Gudur Municipality containing by a measurment of 68 Ankanams. Boundaries: (N) Plot No 3 and House of Sri N Raghavulu (E) Main Road of colony (S) Plot No, B.A and house of K. Balasubrhmanyam (W) Railway land.
3)	10/72-73	శ్రీ షేక్ హాజీ సాహెబ్‌జాన్ తే 31-3-77 ది వరకు మొత్తం రూ. 15,684-75	2-5-77	All the piece or parcel of land and the House constructed in Bellapulane, East Street Gudur East in the Registration sub district of Gudur ward No. 7 in Gudur Municipality containing by a mesurment of 34 Ankanams. Boundaries.- (N) Joint space of path way of three persons pertaining to Mopur Yellama, Shaik Silar Shaib (E) Shaik Silar Shaib's mud wall and vacant site (S) Arambaka Shaik Ansari Saheb's vacant Site (W) Lane.
4)	15/72-73	శ్రీ కొండూరు బాలసుబ్రహ్మణ్యం తే 31-3-77 ది వరకు మొత్తం రూ. 7336-34	2-5-77	All that piece or parcel of land and the House coustructed in plot No. B-1 Nehuru Nagar colony in Gudur East in the Registration sub district of Gudur, and in the Gudur Municipality containing by a measurment of 67 Ankanams in ward No 5 (old) 11 (New) Boundaries: (N) Door No. B-2 alloted to Sri Palepu Dasaratha Rami Reddy (E) Main Road (S) Reservation (W) Railway land.
5)	61/69-70	శ్రీ భాగవతుల సుబ్బమ్మ తే 31-3-77 ది వరకు మొత్తం రూ. 6950-17	3-5-77	All the piece or parcel of land and the House constructed in Katakarajuvari Street in Gudur East in the registration sub disirict of Gudur Ward No. 12 in Gudur Municipality. containing by a measurment of 49 Ankanams Boundaries: (N) Chella Venkatramaiah's open space (E) Raja Street (S) By House wall of Pulimi Kamakshamma and some open space (W) By lane.
6)	16/72-73	శ్రీ ఓబ్బ రంగయ్యశెట్టి తే 31-3-77 ది వరకు మొత్తం రూ. 3954-17	3-5-77	All that piece or parcel of land and the House constructed in plot No. B-9 in Nehuru Nagar colony in Gudur East in Registrarion sub district of Gudur and in registration district of Nellore, Boundaries: Ward No. 5 (old) and 11 (New) in Gudur Municipality bearing R. S. No. 1749-4 and 1752 and bounded on North by plot No. 10 alloted to Sri A. S Subrahmanyam on the East by the Society Main Road on the South by plot No. B-8 and building by Sri S. Krishna Rao and on the west by Railway land and containing by a measurement of 66 Ankanams, 48 Sq. feet or 11 1/9 cents.
7)	68/69-70	శ్రీ దుర్జటి రామారావు తే 31-3-77 ది వరకు మొత్తం రూ. 4899-94	3-5-77	All that piece or parcel of land and the House constructed in Durjati Nagar in Gudur East in the Registration sub district of Gudur Ward No. 6 in Gudur Municipality containing by a measurment of 40 Ankanams. Boundaries: (N) Donka [E] Compound wall of the House of Vepakomma Santamma [S] Irrigation channel [w] Vacant site of Tirumuru Varada Reddy house.
8)	62/69-70	శ్రీమతి దాసరి కృష్ణమ్మ తే 31-3-77 ది వరకు మొత్తం రూ. 7136-22	3-6-77	All the piece or parcel of land and the house constructed in Ganga devalayam veedhi in Gudur east in the registration sub-district of Gudur, in the registration District of Nellore ward No. 6(old) and 3 new) in Gudur Municipality and bounded on the (north) and east by Municipal land leading to Ganga devalayam: South:- Compound stone wall and wall of the thatched house of Tirumuru Varada Reddy. West:- Vacant site of Arumanchipalli Peda Seshamma.
9)	40/67-68	శ్రీ వింజమూరు రాజేంద్రరెడ్డి తే 31-3-77 ది వరకు మొత్తం రూ. 5488-44	4-6-77	All the piece or parcel of land and the house constructed in plot No C10 in Nehru Nagar colony in Gudur East in the Registration Sub-Dist. of Gudur in the Registration Dist. of Nellore. ward No. 5 (old) and ward No 11(new) in Gudur Municipality bearing R C No. 1749/4, 1952-5 and bounded on the Norh:- By societiy's Cross Road, on the South:- Plot No. B-26 and building of Sri V. Sankara Reddy, West: Plot No 30 alloted to Sri Malli Kotaiah, East: Donka to Valayananda Puram, containing by a measurement of 53 Ankanams or 34 sq. Feet or about 9 Cents.

—కొరవ 11 పేజీలో

జిల్లావార్తలు

(వెనుకపేజీ కొనసాగింపు)

స్రద్ధిగా ఆసిదో దీనిఁబట్టే తెస్తుంది దూరదృష్టి బ్యాంకు నిదులకు మూడు శాతాల్లు పుంజాయతి ముఖ్యంగా ఖర్చాదుబ్బు ఒకదానిలో, వసూలైన డబ్బు రెండవదానిలో వుంటుందని. వీళ్ళు రెండవ శాతాలుకుంటి మొదటి ఆకొంటుకు రెండులక్షల రూపాయలు బదలీ చేశారని ఆమాట్ల క్యాషియర్లు శిక్షానంతా ఆగిందో, బిజినెస్ మేనేజరేకాదో తెలియదు. మార్చినుండి క్యాష్‌బుక్‌క్రాయలేదట; సంవత్సరం నుండి అసలు లెక్కలే సరిగా నిర్వహింపబడలేదని కూడా అంటున్నారు. ఆఫీసులోని వీరు వాలు వగైరాల కాళాలు అతుకేదం ఉన్నారు ఆఖరునతెలిసిన మరోసంగతి- షేర్‌క్యాపిటల్ కట్టించుకోకుండా అప్పు లిచ్చిన సొసైటీలుకూడా వున్నాయట.

ఇక అప్పుమంజూరులో అనుసరించిన విధానం పూర్తిగా పార్టీకమనే ఆరోపణలు వుందనే వున్నాయనుకోండి. లోతుగా దర్యాప్తు జరిగితే యింకెన్ని లోపాలు, అవకతవకలు, అక్రమాలు బయటపడతాయో చూడవలసి వుంది.

బిజినెస్ మేనేజరును నస్పెండు చేయడాన్నిబట్టి, వీటన్నిటికీ అతడే కారకుడని బ్యాంకు ప్రెసిడెంట్లు భావించినట్లు మనం అనుకోవాలి. బ్యాంకు అధికారిగా బ్యాంకు కార్యకలాపాలకు మేనేజరు నిస్సంకోచంగా బాధ్యుడే; కాని అధ్యక్షుడు, తదితర డైరెక్టర్లు ఏమైనట్టు? ఇటువంటి వాట్నుంచి వారు బాధ్యులుగారా? బ్యాంకు ఆఫీసునే రెండు నెలలపాటు నెల్లూరుకు మార్చి దాన్ని బ్రాంచిపాలుచేస్తే అధ్యక్షుడు వగైరాలు ఏమిచేస్తున్నారు? లెక్కలు ధారాళంగా యిచ్చేస్తుంటే ఏమిచేస్తు డిరారు? వారు నమ్మకంతోనే ఈ వ్యవహారమంతా జరిగిందా? నస్పెండయిన మేనేజరు ఈనాటివరకు లెక్కవక్క పైకు గింజుకు అప్పెప్పు లేదంటే ఏదో అంధకారం కోసమేనని ఎవరు మనుకోకూడదు? జరిగిన తప్పులన్నిటికీ మేనేజరే బాధ్యతను అంటే అతన్ని నస్పెండు చేసిన తర్వాత తైనా కొత్త మేనేజరుకు బాధ్యతలప్పగించవచ్చుగదా బోర్డైనా ప్రయత్నించిందా? అటువంటిదేమీ వున్నట్లు లేదు. అందువల్లనే బ్యాంకులో జరిగిన అక్రమాలకు, అవకతవకలకు, నిర్లక్ష్య వ్యవహారానికి మేనేజరు ఎంతబాధ్యుడో, బోర్డు అంతే బాధ్యత వహించవలసి వుంటుంది. జరిగిన తప్పులకు మేనేజరును నస్పెండుచేసి నట్లే బోర్డునూ నస్పెండు చేయడం న్యాయంగాదా? బోర్డును అట్టనే పెట్టి బిజినెస్ మేనేజరును మాత్రం తొలగించడం ఏమి ఉచితం?

ఇక ఆడిటింగ్ విషయానికొస్తే ఆడిటర్ల నిర్లక్ష్యం ఎంతయినా వుంది. ఆడిటర్లు ఆడిటింగ్ చేసేటప్పుడు ఏమి చేస్తున్నారు? ఆడిటింగ్ చేసేటప్పుడు ఏమీ కనిపించలేదా? ఆడిటింగ్ చేసేటప్పుడు ఏమీ కనిపించకపోతే ఆడిటింగ్ చేసినట్లు ఎలా సర్టిఫికేట్ యిచ్చారు? ఆడిటింగ్ చేసినట్లు సర్టిఫికేట్ యిచ్చినప్పుడు ఏమీ కనిపించలేదని ఎలా చెప్పగలరు? ఆడిటర్లు ఆడిటింగ్ చేసినట్లు సర్టిఫికేట్ యిచ్చినప్పుడు ఏమీ కనిపించలేదని చెప్పడం ఆడిటర్ల నిర్లక్ష్యం కాదా? ఆడిటర్ల నిర్లక్ష్యం వల్ల బ్యాంకుకు ఎంత నష్టం వాటిల్లిందో ఆ నష్టాన్ని ఆడిటర్లనుండి వసూలు చేయడానికి ఏమైనా అవకాశం వుందా

మాటకచేరి

(5వ పేజీ కొరవ)

"...నా విషమ పరిస్థితికి బాధ్యత అంతా జైలు అధికారులదే. జబ్బు ముదరక ముందే నన్నువాళ్ళు హాస్పిటల్‌కు పోనివ్వలేదు అందువల్ల నేను కృంగిపోయాను, నీరసించి పోయాను, భయపడి పోయాను. మూడు నెలలుగా ప్రతిరోజూ ఆస్పత్రి డాక్టరవద్ద మంచి మాటలు కాదు! నేను దాదాపు చచ్చిపోయాను. అయినా వాళ్ళు మక్కపెట్టి బాధిస్తున్నారు – సిగ్గుమాలిన మనుష్యులు. అసలువాళ్ళు మనుషులేనా?..."

"నేను చస్తాను. నా చావుకు వాళ్ళే కారకులవుతారు. మనిషి ప్రాణం మీదికి వచ్చినా, వాళ్ళకదేమంత పెద్దవిషయంగా కనిపించడంలేదు!"

"...యింత జబ్బు చేసి, దాదాపు చనిపోయే స్థితిలో ఈ జైల్లోవున్నా. నన్ను ఆస్పత్రికి పంపడానికి ఒప్పుకోవటంలేదు (ఎస్. పి.)..."

"...వాళ్లునన్ను చంపేసినా పర్వాలేదు అందుకు నేను సిద్ధంగా ఉన్నాను... నాకు నిజంగా చనిపోవాలనిపిస్తోంది... నన్నుకావాలని నిర్లక్ష్యం చేస్తున్నారు... I will die here slowly, like a forgotten song of the past... గాలి వెలుతురూలేని ఈ నిశ్శబ్ద జైల్లో నన్ను మూసిపెట్టాల్సిన అవసరం ఏమొచ్చింది?..."

—ఈ మాటలు ఏ నవల లోనివో కథ లోనివో అయితే మనం పట్టించుకోనక్కర్లేదు. కాని యివి పచ్చిగుండెలనుండి ఒలికిన నెత్తుటి పలుకులు. మనస్సులో రగులుతున్న భావాలను తనకోసమే రాసిపెట్టుకున్న అగ్నికణాలవంటి మాటలు.

ఐతే ఇవన్నీ యిప్పుడిక్కడ ప్రస్తావిస్తున్నది స్నేహలత ఆ బెంగుళూరు సెంట్రల్ జైల్లో అనుభవించిన కష్టాలను గూర్చి చెప్పుకోడానికికాదు, తిప్పలను చూసి జాలి చెందడానికీ కాదు. దయవూ సంస్కారంవున్న యువతిగా సమాజంలో ఒక ఉన్నతస్థానం గౌరవం కల్గిన స్నేహలత జైల్లో అంతటి దుర్భర జీవితం గడపాల్సి వచ్చిందంటే, ఇక సామాన్యస్త్రీల సంగతేమిటి? తెలిసీ తెలియకో, కడుపాత్రం కోసమో క్షణికోద్రేకంలోనో చిన్న చిన్న తప్పులుచేసి, అవేపెద్ద నేరాలుగా పరిగణించబడి, జైళ్ళపాలై నిరాశనిస్పృహలతో బ్రతుకులీడుస్తున్న పతితులు, భ్రష్టుల బాధా సర్వస్వం ఎందుకులేరు? వారి గతేమిటి? అటువంటి దౌర్భాగ్య స్త్రీలను గూర్చి పట్టించుకొనే దిక్కేది? వారిని గురించి స్నేహలత ఒకపుస్తకం రాయాలని సంకల్పించింది. ఆ పని చేసేవరకైనా ఆమె బ్రతికుంటే, జైళ్ళల్లో మ్రగ్గుతున్న వేలాది నిర్భాగ్యులకెంతో ఉపకారం చేసి పోయి వుండేది. ఆ పతితల దుస్థితిని గూర్చి ఆమె డైరీలో రాసిపెట్టుకొన్న మరికొన్ని భాగాలను చూడండి—

"పాపం.. అమాయికలూ అజ్ఞానులూ అయిన ఈ యువతుల గాథలు వింటుంటే- వాళ్లను వాడుకునే పురుషులేకాక, పోలీసులు, శిక్షించే అధికారులుకూడా వాళ్ళనెట్లా భయపెడ్తున్నారో వింటుంటే- నా హృదయం పగిలిపోతూంది. ఆ వ్యథలో నాతూ, ఎం. ఎస్. ఆర్ (అప్పారావు) జరిగిన అన్యాయాన్ని సైతం మరచిపోతున్నాను... బెంగుళూరు సెంట్రల్‌జైల్లో స్త్రీలను మహాదారుణంగా అమానుషంగా చూస్తారు. జైల్లోకి ఒక స్త్రీ వచ్చిందంటే వెంటనే ఆమెను అందరిముందూ వివస్త్రను చేస్తారు. ప్రతిరోజూ-రోజంతా - స్త్రీ ఖైదీలందరిచేతా దాసీలలా చాకిరి చేయిస్తారు, సామాన్లు మోయిస్తారు, గదులు కడిగిస్తారు, తిట్టిస్తారు. దారుణమైన తిండి- అందులో సత్తువనిచ్చే పదార్థాలేమీవుండవు. గంజితప్ప, కాఫీగానీ టీగానీ యివ్వరు. కొళాయినీళ్ళు వుండవు... పశువుల మాదిరి మాస్తారు.... మందను తోలినట్లు తోల్తారు. రాత్రియే పగలు ఉన్నమాటే వుండదు."

—ఇది ఒక్క బెంగుళూరు సెంట్రల్ జైల్లోని స్త్రీల పరిస్థితిమాత్రమేకాదు, ప్రతి జైల్లోనూ జరిగే అన్యాయాలివి. ఆ జైలు గోడలకే నోళ్ళుంటే ఇట్లాంటి పైశాచిక కృత్యాలను, ఆటవిక ప్రవృత్తులను, ఆ దుర్మార్గుల దౌర్జన్యాలను నిర్బంధాలను గూర్చి ఎంతయినా చెబుతాయి. బెంగుళూరు జైల్లో స్నేహలతవంటి సున్నితహృదయం కల్గిన మహిళ— సంస్కారవతి - వుండింది గనుక ఆ దగాపడిన యువతులకోసం పోరాడింది; తొమ్మిదిరోజులపాటు నిరాహారదీక్షచేసి వాళ్ళ పరిస్థితులు కొంతయినా మెరుగుపర్చగల్గింది; వాళ్ళను పశువులను బాదినట్లు బాదే పద్ధతిని మాన్పించింది. అన్నిటికంటే ముఖ్యంగా-వాళ్ళలో భయం అన్నది కొంతవరకైనా పోయేట్లు చెయ్యగల్గింది. అంతేకాదు, వాళ్ళచేత ఆడించింది పాడించింది, నాటకాలు వేయించింది; వాళ్ళకు చదవనూ రాయనూ నేర్పింది; ముడుచుకపోయిన వాళ్ళమనస్సులను విక

—కొరవ 7 వ పేజీలో

M. B. B. S. (ENTRANCE)

మొదటి బ్యాచ్ 28-4-77 న
ప్రారంభమైంది

రెండవ బ్యాచ్ 15-5-77 న
ప్రారంభించెదము

★

రాజు ట్యుటోరియల్స్

వి. ఆర్. (కాలేజిదగ్గర)

నెల్లూరు-1

Phone: 1843

— బ్రాంచి :—

(పిష్ మార్కెట్టుదగ్గర)

పెద్దబజారు - నెల్లూరు.

బ్రహ్మోత్సవ ఆహ్వానము

శ్రీ అన్నపూర్ణాసమేత శ్రీ ప్రసన్న విశ్వేశ్వరస్వామివారి దేవస్థానం - మైపాడు

నెల్లూరు తాలూకా, నెల్లూరు జిల్లా.

శ్రీవారి బ్రహ్మోత్సవములు మైపాడు గ్రామములో తే 27-4-77 ది నుండి తే 5-5-77 ది వరకు

నిత్యపూజా కైంకర్యములతో, మంగళవాయిద్య విద్యుద్దీపాలంకరణ బాణాసంచా పేడుకలతో,

నృత్యనాటకములతో అతివైభవముగా జరిపించబడును. అతిముఖ్యముగ-

తే 1—5—77 ది.	రావణసేవ గ్రామ ఉత్సవము	రాత్రి 9 గం. నుండి మోహినీభస్మాసుర నాటకము
తే 2—5—77 ది	నందిసేవ మూలవరులకు పూలంగి	రాత్రి 9 గం. పొన్నాల రామసుబ్బారెడ్డి అండ్ పార్టీ వారిచే "సతీ సావిత్రి" నాటకము.
తే 3—5—77 ది	సా. 6 గం. నుండి కళ్యాణ మహోత్సవం	రాత్రి 9 గం. నుండి కోట సుబ్రహ్మణ్యశాస్త్రి అండ్ పార్టీ వారిచే భరతనాట్య ప్రదర్శనలు

——మొదలగు అనేక కార్యక్రమములు జరుగును. గాన ఎల్లరు విచ్చేయ ప్రార్థన——

ఇట్లు ధర్మకర్తల మండలి

శ్రీ చలంచర్ల రాఘవరెడ్డి (చేర్మెన్) శ్రీ పట్నం పేరారెడ్డి (ట్రస్టి) శ్రీ కొండూరు ఆదిశేషారెడ్డి (ట్రస్టి) శ్రీ అయితా చెంచులక్ష్మయ్య
శ్రీ గజ్జల దినకరరెడ్డి (ట్రస్టి) శ్రీ మాదా గోవిందయ్య (ట్రసి) శ్రీమతి గండవరం నాగభూషణమ్మ (ట్రస్టి)

—ఏ. యల్. నరశింహయ్య ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thirrarajuvari Street Nellore (A. P.)